TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 118 | ఆదివారం 22-12-2024 | పేజీలు : 5 | వెల :4/-



2లో

## వంద శాతం రుణమాఫీ- నిరూపిస్తే రాజకీయ సన్యాసం

- ప్రభుత్వానికి కెటిఆర్ సవాల్



## అదొక యాక్సిడెంట్... నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు: అల్లు అర్జున్

- అల్లు అర్జున్ పై తీవ్ర ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి, అక్బరుద్దీన్ ఒవైసీ
- అసెంబ్లీలో ఇవాళ అల్లు అర్జున్ పై నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి
- మంత్రులది కూడా అదే బాణీ
- తీవ్ర మనస్తాపంతో మీడియా ముందుకు వచ్చిన అల్లు అర్జున్

2లో

- స్పష్టం చేసిన రేవంత్
- అప్పులతో ఖజనా ఇచ్చింది బిఆర్ఎస్
- వచ్చే నిధులన్నీ మిత్తిలకే సరిపోతుంది
- అందుకే ఆరు గ్యారంటీల అమలు ఆలస్యం
- ఆర్థిక ఇబ్బందులలో సైతం రుణ మాఫీ చేశాం
- ఉచిత బస్సు, విద్యుత్, గ్యాస్ పథకాలు అమలు చేస్తున్నాం
- వ్యవసాయం చేసే వారికే రైతు భరోసా ఇస్తాం
- సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాలలో భరోసా నిధులు
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన



## రేట్లు పెంపు.. బెన్ఫిట్ షోలకు

# ఇక మంగళం

హైదరాబాద్: తాను సిఎంగా ఉన్నంతకాలం తెలంగాణాలోని థియేటర్లలో టిక్కెట్ల పెంపు, బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. అసెంబ్లీలో నేడు ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. ఈనెల 4న ఆర్టీసీ క్రాస్ రోడ్లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నాడు. అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ అంశంపై సీఎం స్పందించిన ముఖ్యమంత్రి సంధ్య థియేటర్కు వెళ్లేందుకు ఉన్నది ఒక్కటే దారి.. రావొద్దని పోలీసులు చెప్పినా లెక్క చేయకుండా అల్లు అర్జున్ వచ్చారని అన్నారు.. . ఈ వ్యవహారం ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉన్నందున పెద్దగా మాట్లాడటం సరైంది కాదన్నారు. ఇలా చేస్తే దర్యాప్తు అధికారి ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.%ఈ నెల రెండో తేదిన చిక్కడపల్లి పీఎస్ లో సంధ్య థియేటర్ యాజమాన్యం దరఖాస్తు చేసిందని,. ఈ నెల 4న పుష్ప 2 సినిమా విడుదలవుతుందని అందులో పేర్కొన్నారని చెప్పారు. . ఆ రోజు ఈ చిత్రంలో నటించిన హీరో, హెూరోయిన్, ప్రొడ్యూసర్ మరికొంత మంది సంధ్య థియేటర్కు వస్తున్నారని, . బందోబస్తు కావాలని దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. దీనిపై . మరుసటి రోజు చిక్కడపల్లి సీఐ సంధ్య థియేటర్ యామమాన్యానికి లిఖితపూర్వక సమాధానం పంపించారని రేవంత్ తెలిపారు.

సంధ్య థియేటర్ పరిసరాల్లో రెస్టారంట్లు, ఇతర థియేటర్లు ఉన్నాయని,. థియేటరు ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటే ఉందని. సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టంగా మారుతుంది ఆ పోలీసులు ఆ లేఖలో పేర్కొన్నారు.. దీంతో సెక్యూరిటీ ఇవ్వడం సాధ్యం కాదని అంటూ హీరో, హీరోయిన్, ప్రొడ్యూసర్ ఎవరైనా థియేటర్కు రావడానికి అనుమతి ఇవ్వలేమని,. మీరు పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరిస్తున్నాం అని పోలీసులు లిఖితపూర్వకంగా స్పష్టం చేశారని సభలో సిఎం వెల్లడించారు.దపోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ పుష్పని చిత్రం ప్రీమియర్ షో రోజున అల్లు అర్జున్ థియేటర్ వద్దకు వచ్చారన్నారు.. తన కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుతూ సంధ్య థియేటర్ వద్దకు వచ్చారని,. ఆ సమయంలో తమ అభిమాన నటుడిని చూడాలని చుట్టుపక్కల ఉన్న థియేటర్లలోని అభిమానులందరూ ఇక్కడికే వచ్చారని పేర్కొన్నారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపించేందుకు గేటు తెరవడంతో ఒక్కసారి వందల సంఖ్యలో అభిమానులందరూ థియేటర్ లోపలికి వచ్చేందుకు ప్రయత్నించిన క్రమంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోయారన్నారు. తోపులాటలో ఆమె కుమారుడికి బ్రెయిన్ డ్యామేజ్ అయిందని, . ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.. మనిషి ప్రాణాలు పోవడం కారణమైన వారిని ఇప్పటికే అరెస్ట్ చేశామని, ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది" అని సీఎం వివరించారు. ఈ ఘటన తర్వాత ఇకపై కొత్త సినిమాలకు టిక్కెట్ పెంపు,అదనపు షోలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించినట్లు చెప్పారు.. అల్లు అర్జున్ ర్యాలీగా వెళ్లడం వల్లే తొక్కిసలాట జరిగిందని రేవంత్ చెప్పారు. 20 రోజులుగా ఆసుపత్రిలో చిన్నారి కోమాలో ఉంటే ఇంత వరకు ఒక్క సినీ ప్రముఖుడు కూడా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించలేదని రేవంత్ విమర్శించారు. అల్లు అర్జున్ కు కన్ను పోయిందా? కాలు పోయిందా? ఎందుకు

మిగతా 2లో



## ఉచిత బస్సు పథకం...

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!

- మహిళలకు ఉచిత బస్సు పథకంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- ముగ్గురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు
- రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హెూం శాఖల మంత్రులు సభ్యులుగా సబ్ కమిటీ

**అమరావతి:** ఏపీ ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. దాంతో ఈ స్కీమ్ అమలు ఎప్పుడెప్పుడా అని మహిళలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నా రు. తాజాగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుతెన్నుల పరిశీలనకై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు మంత్రులతో ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హెూం శాఖల మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపింది. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం ఎలా అమలు అవుతోంది, అక్కడి విధివిధానాలు, ఏపీలో ఎలా అమలు చేస్తే బాగుంటుంది తదితర విషయాలపై మంత్రుల కమిటీ వీలైనంత త్వరగా నివేదికను, సూచనలను ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ఏపీలో ఈ పథకం అమలు కానుంది.

## మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం: పవన్ కల్యాణ్



**అమరావతి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని

మిగతా 2లో

- అల్లూరి జిల్లాలో పవన్ పర్యటన
- బల్లగరువులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఓట్ల కోసం తాము పనిచేయడంలేదని స్పష్టీకరణ

## డోలీ మోతలకు ఇక మన్యం దూరం

- రోడ్ల నిర్మాణంతో గిరిజనుల కొత్త ప్రయాణం : పవన్ కల్యాణ్



సాలూరు – ఒకటే మాట చెబుతున్నా మేం మీ కోసమే పని చేస్తాం. మీకు మాట ఇచ్చి అయిదేళ్లు తర్వాత వచ్చి వెళ్లం . అధికారం లేనప్పుడు తిరిగాం. బుగ్గలు తడమటం తెలీదు, తల నిమరటం రాదు. కన్నీళ్లు తుడిచి పారిపోను. మీకు మాట ఇచ్చాను. రెండు నెలలకు ఒక సారి మన్యంలో తిరుగుతాను. గిరిజన బిడ్డలకు, గిరిజన యువతకు, గిరిజన పెద్దలకు గిరిజన తల్లులకు చెబుతున్నా.. వళ్లు వంచి పని చేస్తాను. అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.వాతావరణం అనుకూలించక పోయినా.. చిరుజల్లులు తడిపేస్తున్నా.. మన్యంలో డోలీ మోతల కాలం చెల్లాలనే లక్ష్యంతో పవన్ మన్యంలో అడుగుపెట్టారు. కొండలు, గుట్టలను లెక్క చేయలేదు. సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలం, పనసభద్ర పంచాయతీలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇకపై గిరిజన గ్రామాల్లో డోలీల బాధలు ఉండకూడదు అనే లక్ష్యంతో 55 గిరిజన ప్రాంతాలను కలిపేలా రూ.36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ మేర రహదారుల నిర్మాణం పునాది వేశారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి కాగానే , 3,782 మంది గిరిజనుల డోలీ కష్టాలు తీరుతాయి. ఔను ఇన్ని దశాబ్దాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ఈ ప్రాంతాల్లో, గత 3 ఏళ్లలో దాదాపు 21 డోలి మోతలు జరిగాయి. ఇక పవన్

మిగతా 2లో

# జగిత్యాల జిల్లాలో ఘరానా మోసం

### గంగు అనే వృద్ధురాలిని మాటలతో మభ్య పెట్టి నగలతో ఉడాయించిన వ్యక్తి.

### పోలీసులకు ఫిర్యాదు చేసిన వృద్ధురాలు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 21 :**కోరుట్ల లో ఘరానా మోసం వెలుగు చూసింది. పింఛన్ ఇప్పిస్తానంటూ ఓ యువకుడు.వృద్దురాలి బంగారు ఆభరణాలను చోరీ చేశాడు.అసలు విషయం తెలియటంతో మోసపోయిన వృద్ధురాలలు. లాబోదిబో అంటు పోలీసులను ఆశ్రయించింది.సీసీ పుటేజీ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.అవ్వా అని పిలిచాడు.. గుర్తు పడుతున్నావా అని అడిగాడు.. పింఛన్ వస్తలేదా అని అప్యాయంగా పలకరించాడు. నాలుగు లక్షలు వచ్చి బ్యాంకులో ఉన్నాయి..ఫోటో దిగితే వస్తాయని మాయ మాటలు చెప్పాడు. ఒంటిపై బంగారం ఉంటే పింఛన్ రాదని చెప్పి ఒట్టి పై ఉన్న బంగారు నగలు తీసి,ఫోటో తీసుకొస్తానని ఆభరణాలతో ఉడాయించాడు. ఈ ఘరానా మోసం జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగింది.

**బాగున్నావా అవ్వా అంటూ...**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు మెడిసిన్ కోసం కోరుట్ల కు వెళ్ళింది.మందులు తీసుకుని ఇంటికి వెళ్ళేందుకు కోరుట్ల నంది విగ్రహం వద్ద గల బస్టాఫ్ కు చేరింది. ఒంటరిగా వచ్చిన వృద్ధురాలను గమనించిన మోసగాడు,ఆ ముసలమ్మ తో మాటలు



కలిపాడు.అవ్వా బాగున్నావా అని పలుకరించాడు. నన్ను గుర్తు పడుతున్నావా అని అడిగాడు. ఏమో నాకు కళ్ళు నదరిస్తాలేవు అని చెప్పింది ముసలమ్మ..నేను మీ వార్డు మెంబర్ ను అంటూ పింఛన్ తీసుకున్నావా అని ఆప్యాయంగా మాటలు కలిపాడు.నాలుగు లక్షలు నీ ఖాతాలో జమ అయిందని చెప్పాడు. ఎవరికి చెప్పకు, నీ ఒక్కదానికి ఆ డబ్బులు ఇప్పిస్తా, ఒక ఫోటో ఇస్తే సరిపోతుంది అన్నాడు. ఆప్యాయంగా నిత్యం చూసిన వ్యక్తిలా పలుకరించడంతో తెలిసిన వ్యక్తేనని ముసలమ్మ ఆ యువకుడిని నమ్మింది.బస్ స్టాప్ నుంచి కొద్ది దూరంలోని సంధిలోకి తీసుకెళ్లాడు. ఫొటో తీయాలి,నీ ఒంటిపై బంగారు నగలు ఉంటే ఫొటోలో అవి కనిపిస్తే పింఛన్ రాదని నమ్మబలికాడు.దీంతో నిజమే కావచ్చని భావించిన వృద్దురాలు మెడలోని రెండున్నర తులాల బంగారు చైన్, చెవి కమ్మలు తీసి ఇచ్చింది.మరో మహిళా లక్ష్మి అక్కడుంది, ఆమెకు ఈ నగలు ఇచ్చి ఫోటో తీసుకొద్దాం పదా అని చెప్పి నగలతో ఉడాయించాడు.

**పోలీసులను ఆశ్రయించిన వృద్ధురాలు....**

యువకుడు చెప్పినట్లు వ్యవహరించిన వృద్ధురాలు మోసపోయి లాబోదిబో అంటు పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు వెంటనే రంగంలో దిగి బస్ స్టాప్ వద్ద సీసీ కెమెరాలను పరిశీలించారు. బస్ స్టాప్ నుంచి బంగారం నగలతో యువకుడు పారిపోయే వరకు సిసి కెమెరాలో స్పష్టంగా యువకుడి తతంగం రికార్డు అయింది. సిసి పుటెజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గుర్తుతెలియ వ్యక్తులు మాయ మాటలు చెప్పితే నమ్మి మోసపోవద్దని పోలీసులు కోరుతున్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
ఆదివారం 22 డిసెంబర్ 2024

# రేట్లు పెంపు.. బెన్ఫిట్ షోలకు ఇక మంగళం

అందరూ ఆయన దగ్గరకు వెళ్లి ఓదారుస్తున్నారని మండిపడ్డారు.. ఒక సినీ నటుడిని అరెస్ట్ చేస్తే ఇంతర రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం బిఆర్ఎస్ నని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.. తలకు మించిన అప్పులతో తెలంగాణ ప్రజలను మోసం చేసింది వారేనని అన్నారు.. బిఆర్ఎస్ నిర్వాకంతోనే ఆరు గ్యారంటీలు అమలులో జాప్యం జరుగుతున్నదని అన్నారు. రైతు భరోసాపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రవేశపెట్టిన తీర్మానంపై ఆయన మాట్లాడుతూ, ఏకంగా 11.5 శాతం వడ్డీకి రుణాలు తెచ్చి తెలంగాణను రుణగ్రస్త రాష్ట్రంగా చేశారని మండిపడ్డారు.. ఈ అప్పులపై వడ్డీకే తాము నెలకు ఆరువేల కోట్లు వడ్డీకే కడుతున్నామన్నారు.. ఇతర దేశాలలో ఇలా రుణం తీసుకుంటే వాళ్లను ఉరి తీసేవాళ్లమని అన్నారు..

ఆర్థిక పరిస్థితిని దివాళా తీయించిన బిఆర్ ఎస్ కు తాము ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని అడిగే హక్కు లేదని అన్నారు.. ఇన్ని అప్పులు ఉన్నప్పటికీ ఆరు గ్యారంటీలు అమలుకు కట్టుబడి ఉన్నామని అన్నారు రేవంత్ .. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రుణ మాఫీని విజయవంతంగా అమలు చేశామన్నారు.

తాము కూడా అప్పులు చేస్తున్నామని, అయితే వాటిని అభివృద్ది కార్యక్రమాలకే వినియోగిస్తున్నామన్నారు సిఎం.. పిల్లలకు సరైన తిండిపెట్టకపోవడం కూడా గత ప్రభుత్వ ఘనతే అని అన్నారు. హస్టళ్ల బిల్లులు బకాయిలు పెట్టడంతో గురుకులాలలో ఇబ్బందులు కలుతున్నాయన్నారు.. దీని బాధ్యత కూడా బిఆర్ఎస్ దేని చెప్పారు..

వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.. విధివిధానాలు ఖరారు చేసే పనిలో ఉన్నామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసా సాయం రైతుల ఖాతాలలో జమ చేస్తామని వెల్లడించారు.. నేడు సభ్యుల అభిప్రాయాలతో రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేయాలి అనుకున్నామని తెలిపారు. వ్యవసాయం చేసుకునే వారికి పెట్టుబడి సహాయం అని కేసీఆర్ ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసిందని గుర్తుచేశారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలకు పోవడం వల్ల అనర్హులకు ఆయాచిత లబ్ధి జరిగిందని అన్నారు. దీని కారణంగా అనర్హులైన వారికి రూ. 22,606 కోట్లు సాగు చేయని భూములకు రైతుబంధు అందిందని చెప్పారు. లే అవుట్‌లకు, రాజీవ్ రహదారి, శ్రీశైలం హైవే, క్రషర్లు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు కూడా అదేవిధంగా తాము చేయాల అని ప్రశ్నించారు..

కెసిఆర్ ప్రభుత్వంలో దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతుబంధు తీసుకున్నారన్నారు రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వ పెద్దల అనుచరులమని, , బంధువులమని వేల కోట్లు కొల్లగొట్టారన్నారు.. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారు అనుకున్నామని, ఈసారి కూడా తాము నిరాశ చెందామన్నారు. కొండలు, గుట్టలు, లే అవుట్లకు కూడా రైతు భరోసా ఇవ్వాలా అని ప్రశ్నించారు. . మమ్మల్ని ఆదర్శంగా తీసుకుని రైతు భరోసా ఇవ్వాలని బిఆర్ఎస్ అంటున్నదని, అంటూ . మీరు కాదు మాకు ఆదర్శకాదని తేల్చి చెప్పారు రేవంత్.. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటే తాము ఇక్కడ ఉండేవారం కాదని అన్నారు..మీరు ఇప్పటికే 2023లో ఓడి పోయారని, ఆ తర్వాత లోక్ సభ ఎన్నికలలో డిపాజిట్లు పోయాయని గుర్తు చేశారు. . ఇకముందు ఊడ్చుకుపోతారని బిఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు.. . వ్యవసాయ దారులు మాకు ఆదర్శమన్నారు.

రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో మీ సూచనలు చెప్పండని తాము కోరితే అబద్దాల సంఘం అధ్యక్షుడు అయిన కెసిఆర్ సభకు రాలేదని దెప్పిపొడిచారు రేవంత్ ..ఇక ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యల పై అబద్దాలు చెబుతున్నారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా తెలంగాణలో 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు.. 2014 నుంచి16 మధ్య కేంద్ర లెక్కల ప్రకారం రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు%ొ% ఇది అందరం తలదించుకునే విషయమన్నారు . దీన్ని కూడా గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు రేవంత్ . ఓడినా మనుషులు , మాటలు మారడం లేదని బిఆర్ఎస్ నేతలకు చురకలంటించారు.

**మీ రుణ మాఫీ వడ్డీలకే సరి..**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన రుణమాఫీ రూ.16, 909 వేల కోట్లు అని వివరించారు రేవంత్ .. ఆ మొత్తం రైతుల తెచ్చిన రుణంపై వడ్డీకే సరిపోయిందన్నారు.. . అసలు అలాగే ఉండిపోయిందన్నారు.. మీరు నాలుగేళ్లలో కేవలం 21 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది." అని గుర్తుచేశారు.

# వంద శాతం రుణమాఫీ- నిరూపిస్తే రాజకీయ సన్యాసం

**హైదరాబాద్ :** ఈ రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా వెంటనే ఇచ్చి రాజకీయ సన్యాసం తీసుకుంటానని అధికార పక్షానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ చేశారు. అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని రద్దు చేసి రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు.. దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు రుణాలు తెచ్చుకోండి అని ఇదే రేవంత్ రెడ్డి అన్నారన్నారు.

డిసెంబర్ 9న రుణమాఫీపై మొదటి సంతకం పెడుతా అన్నారని,. ఏకకాలంలో ఒకటే పెన్ స్ట్రోక్‌తో రుణమాఫీ చేస్తా అని చెప్పారని వివరించారు. డిసెంబర్ 7న స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్‌లో రుణమాఫీ కోసం రూ. 49 వేల 500 కోట్లు అని వెల్లడించారని అంటూ ఒక్క సంవత్సరం కడుపు కట్టుకుంటే రుణమాఫీ చేసేస్తాం. రూ. 40 వేల కోట్లు కట్టేస్తాం అని స్వయంగా రేవంత్ ప్రకటించారని గుర్తు చేశారు.ఇక ఈ రుణ మాఫీ లెక్కలు గురించి ప్రస్తావిస్తూ, సీఎం రూ. 40 వేల కోట్లు అంటే.. కేబినెట్‌కు వచ్చే వరకు రూ. 31 వేల కోట్లు, బడ్జెట్‌కు వచ్చేసరికి రూ. 26 వేల కోట్లు అయిందన్నారు కెటిఆర్. మొన్న జరిగిన పాలమూరు విజయోత్సవ సభలో రూ. 19 వేల కోట్లు అని సీఎం చెప్పారన్నారు.

**ప్రభుత్వానికి సవాల్..**

ఈ ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నాం.. ఈ రాష్ట్రంలో ఏ ఊరికైనా పోదాం.. కొండారెడ్డిపల్లే, సిరిసిల్ల, పాలేరు పోదాం.. వాళ్ల ఇష్టం. ఏ ఒక్క ఊరిలో నైనా వంద శాతం రుణమాఫీ జరిగిందని చెబితే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా వెంటనే ఇచ్చి రాజకీయ సన్యాసం తీసుకుంటాం. ఈ రకమైన బుకాయింపు, మోసం ప్రభుత్వానికి మంచిది కాదు. రుణమాఫీ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. ఇక ఎన్నికల ప్రచారంలో రైతుబంధు గురించి మాట్లాడుతూ, రైతుబంధు ఎందుకు ఆగిపోతది అని రేవంత్ రెడ్డి అన్నారని కెటిఆర్ చెప్పారు. ఆ పథకం ఆపేందుకు హౌలాగాళ్లమా అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారన్నారు. మరి వానకాలం రైతుబంధు ఎందుకు ఎగ్గొట్టారని రేవంత్ ను సభలో నిలదీశారు కెటిఆర్.తాము ప్రభుత్వంలో ఉండగా, ఒక పంట కాదు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని రేవంత్ రెడ్డి చేసిన డిమాండ్ ను ప్రస్తావిస్తూ, తాము కూడా మూడు పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కౌలు రైతుకు, భూ యజమానికి రైతుబంధు ఇస్తామన్నారు. తప్పకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సభలో కోరారు. . మొదటి వంద రోజుల్లోనే రైతుభరోసా ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని,. అప్పుడేమో అందరికి అని ఇప్పుడేమో కొందరికి అని కోతలు పెట్టారని కెటిఆర్ ఎత్తి పోడిచారు.రైతు భరోసారకు బడ్జెట్‌లో రూ. 15 వేల కోట్లు కేటాయించారని అంటూ . 70 లక్షల మంది రైతన్నలకు రూ. 23 వేల కోట్లు కావాలన్నారు. దీంతో రైతుబంధు కోతలకు సిద్ధపడ్డ తర్వాతనే కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు కెటిఆర్. రైతుబంధుపై మంత్రివర్గ ఉపసంఘం వేసి టైం పాస్ చేస్తున్నారని ఆరోపించారు కెటిఆర్ . వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్టే.. ఇప్పుడు కూడా రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. . మేనిఫెస్టోలో కోతల గురించి ఎందుకు చెప్పలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు . ఈ రాష్ట్రంలో కోటి పైచిలుకు పాన్ కార్డులు ఉన్నాయని, . వీళ్లకు కట్ చేస్తామంటే ఎలా..? అంటూ నిలదీశారు.. భూమి ఉండి ఐటీ కట్టే వాళ్లకు కట్ చేస్తామంటే ఎలా..? అంటూ ప్రశ్నించారు. ఈ కోతలతో రైతుబంధు పథకానికి ఉరి వేయబోతున్నారని తమకు అనుమానం అని కేటీఆర్ పేర్కొన్నారు. భూమి ఉన్న ప్రతి ఒక్కరికి రైతు బంధు ఇవ్వాల్సిదేనని కెటిఆర్ సభలో డిమాండ్ చేశారు..

# అదొక యాక్సిడెంట్... నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు: అల్లు అర్జున్

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ తదితరులు చేసిన తీవ్ర ఆరోపణల పట్ల టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీవ్ర మనస్తాపంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున జరిగింది అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందడం తనను కలచివేసిందని, ఆమె కుటుంబానికి, ముఖ్యంగా ఆమె భర్తకు సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాళ్లబ్బాయి శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. "జరిగిన ఘటనలో ఎవరి తప్పు లేదు... అదొక దురదృష్టకరమైన యాక్సిడెంట్. మేం ఒక మంచి సినిమా అందించాలని శ్రమించాం... థియేటర్ వాళ్లు కూడా ఒక మంచి సినిమా వేయాలని తాపత్రయపడ్డారు... పోలీసులు కూడా శక్తిమేర రక్షణ కల్పించాలని కృషి చేశారు... అయినప్పటికీ కూడా ఆ ఘటన జరిగింది. అందుకు ఎవరూ బాధ్యులు కారు. ఆ ఘటనకు దారి తీసిన పరిస్థితులు ఎవరి నియంత్రణలో లేవు. ఆ కుటుంబానికి జరిగింది తీరని నష్టం. అందుకు వారికి సంతాపం తెలియజేసుకుంటున్నాను. సినీ రంగానికి చెందిన వ్యక్తిగా నా జీవిత లక్ష్యమే... థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులను ఎంటర్టయిన్ చేయడం. థియేటర్ వచ్చిన జనాలను నవ్వుతూ పంపించాలన్నదే నా ఉద్దేశం. ప్రేక్షకుల మనసులను గెలిచి, సంతోషంగా పంపించాలని భావించే వ్యక్తిని. థియేటర్ ను ఒక ఆలయంలా భావించే వ్యక్తిని నేను... అలాంటి థియేటర్ లో ఘటన జరిగిందంటే నాకంటే బాధపడే వ్యక్తి మరొకరు ఉంటారా? చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ప్రతి గంటకు వివరాలు తెలుసుకుంటూనే ఉన్నాను.

ఇవాళ నేను ప్రెస్ మీట్ పెట్టడానికి కారణం... చాలావరకు తప్పుడు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన సమాచారం అందకపోవడం వల్ల కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సందర్భంగా నేను ఏ రాజకీయ నేతను, ఏ ప్రభుత్వ విభాగాన్ని, ఇంకెవరినీ కూడా తప్పుబట్టడంలేదు. థియేటర్లలో టికెట్ రేట్లు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చారు... బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చారని ప్రభుత్వ పరంగా కూడా మేం సంతోషంగా ఉన్నాం. ఇప్పుడు నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు... నేను ఇలా ప్రవర్తించాను, నేను అలా అన్నాను అని చాలా తప్పుడు ఆరోపణలు వచ్చాయి... వాటిపై వివరణ ఇవ్వాలన్నదే నా ప్రయత్నం. నాపై ఇలాంటి దారుణమైన ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరం. 20 ఏళ్లుగా నన్ను చూస్తున్నారు కదా... నేను అలా మాట్లాడగలనా? నేను నటించిన సినిమా గ్రాండ్ సక్సెస్ అయింది... కానీ ఆ సినిమాకు సంబంధించి సెలబ్రేషన్స్ లోనూ నేను పాల్గొనలేకపోతున్నాను, కనీసం నా ఆఫీసుకు కూడా వెళ్లలేకపోతున్నాను. ఈ సమయంలో ఎలా ఉండాలి, కానీ పరిస్థితి ఎలా మారిపోయింది అని ఇంట్లోనే కూర్చుని విపరీతంగా బాధపడుతున్నాను. మూడేళ్లు కష్టపడి తీసిన సినిమాను నేను ఇంతవరకు థియేటర్లో చూడలేదు. నేను నటించిన సినిమాలు థియేటర్ లో చూడడం నాకు అత్యంత ప్రధానమైన విషయం. ఈ సినిమా ఎలా తీశాం... రాబోయే సినిమాలు ఎలా తీయాలి అనేది నేను థియేటర్లోనే నేర్చుకుంటాను. తొక్కిసలాట జరిగితే నేను అలా మాట్లాడానంట... కాళ్లు చేతులు విరిగినా ఫర్వాలేదు అన్నానంట... ఇలా మీడియా ముందు నా మీద విపరీత ఆరోపణలు చేస్తుంటే నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నట్టే భావించాలి. తెలుగుజాతిని ఎంతో ఉన్నతంగా నిలపాలన్న ప్రయత్నంతో చేసిన సినిమా అది. అందుకోసం మూడేళ్లు కష్టపడ్డాం. ఇప్పుడు నేను మాట్లాడేది కూడా ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించడం కాదు. జరిగిన విషయాలన్నీ వరుసగా చెబుతాను. కోట్లు ఖర్చు పెట్టి తీసిన సినిమాలు థియేటర్ లో చూస్తేనే, అది ఎలా వచ్చిందో అర్థమవుతుంది. అందుకే ఆ రోజున పుష్ప-2 చూసేందుకు వచ్చాను.

గత 20, 30 ఏళ్లుగా నేను అదే థియేటర్ కు వెళుతున్నాను. నా సినిమాలకే కాదు, ఇతర హీరోల సినిమాలకు కూడా వెళుతుంటాను. అటువంటిది... నేను బాధ్యతారాహిత్యంతో ప్రవర్తించానని, అనుమతి లేకుండా వెళ్లాననేది పూర్తిగా అసత్యం. థియేటర్ వాళ్లు అనుమతి తెచ్చుకున్నారన్న కారణంతోనే మేం అక్కడికి వెళ్లాం. మేం వెళ్లేసరికి అక్కడ పోలీసులు జనాన్ని నియంత్రిస్తున్నారు. నేను వాళ్ల డైరెక్షన్ లోనే ముందుకు వెళ్లాను.

ఒకవేళ ఏదైనా ఇబ్బంది ఉంటే... సార్, పర్మిషన్ లేదు అని వాళ్లే (పోలీసులు) చెబుతారు... కానీ అక్కడ పోలీసులే జనాన్ని కంట్రోల్ చేస్తుంటే, పర్మిషన్ ఉందనుకుని ముందుకు వెళ్లాను. అక్కడ ఊరేగింపు జరిగినట్టు కూడా ఆరోపణలు వచ్చాయి. అక్కడ రోడ్ షో కానీ, ఊరేగింపు కానీ జరగలేదు. థియేటర్ నుంచి కొన్ని మీటర్ల దూరంలో కారు ఆగిపోయింది. అక్కడ విపరీతమైన జనం ఉన్నారు. మనం ఒక్కసారి వారికి కనిపిస్తే కానీ వాళ్లు వెళ్లరు. పోలీసులు కానీ, బౌన్సర్లు కానీ... సార్ మీరు ఒక్కసారి వాళ్లకు చేయి ఊపండి సార్ వెళ్లిపోతారు అని చెబుతుంటారు. దాంతో మేం కారులోంచి బయటికి వచ్చి చేయి ఊపుతుంటాం... నేనే కాదు, ఏ నేత అయినా, ఏ సెలబ్రిటీ అయినా ఇలాగే చేస్తారు. నా కోసం వేలమంది వచ్చినప్పుడు నేను కార్లోనే కూర్చుండిపోతే అహంకారి అనుకుంటారు. అందుకే, కారులోంచి బయటికి వచ్చి వారికి అభివాదం చేశాను. అక్కడ్నుంచి థియేటర్ లోపలికి వెళ్లాను. థియేటర్ లోపల నాతో ఏ పోలీసు మాట్లాడలేదు, నాకు ఏ విషయం చెప్పలేదు. మేనేజ్ మెంట్ తరఫున వచ్చి నాకు చెప్పిందేమిటంటే... సర్... బయట అతి భారీగా జనం ఉన్నారు... పోలీసులు వారిని కంట్రోల్ చేయడం కష్టమవుతుంది సర్... మీరు వెళ్లిపోండి అని చెప్పారు. దాంతో నేను థియేటర్ నుంచి వెళ్లిపోయాను. సినిమా ప్రారంభమైన కొద్దిసేపటికే బయటికొచ్చేసి... అక్కడ్నించి వెళ్లిపోయాను. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది, ఆమె బిడ్డను ఆసుపత్రిలో చేర్చారు అనే విషయాలు నాకు తర్వాతి రోజు తెలిశాయి. దాంతో నేను షాక్ అయ్యాను. ఆ రోజున థియేటర్ లో నా పిల్లలు కూడా నా పక్కనే కూర్చుని సినిమా చూస్తున్నారు. తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందింది అని తెలిస్తే పిల్లలను వదిలేసి నేను ఒక్కడ్నే వెళ్లిపోతానా? జనం ఎక్కువగా ఉన్నారన్న సమాచారంతోనే అక్కడ్నించి వెళ్లిపోయాను.

మహిళ మృతి చెందిన విషయం తర్వాతి రోజు తెలియగానే వెంటనే బన్నీ వాసుకు ఫోన్ చేసి, నేను ఆసుపత్రికి వెళ్లి వాళ్లను పరామర్శిస్తాను అని చెప్పాను. మీరు ఇప్పుడే వద్దు... అక్కడ వాళ్లు ఎమోషనల్ గా ఎలా ఉన్నారో చూసుకుని, ఆ తర్వాత మీరు వస్తే బాగుంటుంది... ముందు నేను వెళ్లొస్తాను అని బన్నీ వాసు అన్నాడు. ఆసుపత్రికి వెళ్లిన బన్నీ వాసుకు ఫోన్ చేస్తే... సార్ మీరు ఇప్పుడు ఇక్కడికి రావొద్దు... రాత్రి మీరు థియేటర్ కు వెళ్లినందుకే జరిగిందని అంటున్నారు... ఇప్పుడు మీరు ఆసుపత్రికి వస్తే మళ్లీ ఏదైనా ప్రాబ్లం అవుతుందేమో... అంత్యక్రియలు పూర్తయ్యాక వాళ్లను నేనే మీ వద్దకు తీసుకువస్తాను అన్నాడు. ఈ సమయంలో బాధితుల వద్దకు వెళ్లడం సరికాదని మా న్యాయబృందం కూడా చెప్పడంతో నేను ఆగిపోయాను. చిరంజీవి అభిమానులు, పవన్ కల్యాణ్ గారి అభిమానులు చావుబతుకుల్లో ఉన్నారని తెలిస్తే నేను వెళ్లి వారికి సహాయం చేస్తుంటాను. ఓసారి విజయవాడ వెళ్లాను, ఓసారి వైజాగ్ వెళ్లాను... అలాంటిది నా సొంత అభిమానులకు ఇలా జరిగితే కలవకుండా ఎలా ఉండగలను? కానీ న్యాయపరంగా అది కుదరదు కాబట్టి ఆగిపోవాల్సి వచ్చింది.

నేను కూడా ఆ ఘటనపై షాక్ లో ఉన్నాను. అటు బాధితుల వద్దకు వెళ్లకుండా, ఇటు ఏమీ మాట్లాడకుండా ఉంటే బాగుండదన్న ఉద్దేశంతో అప్పటికప్పుడు ఒక వీడియో పెట్టాను. డబ్బు ఇస్తానని ప్రకటించడం అనేది... నేను మీకు అండగా ఉన్నాను అని చెప్పడమే నా ఉద్దేశం. ఓ కుటుంబం ఇంత బాధలో ఉంటే మనం విజయోత్సవాలు ఎలా చేసుకుంటాం అని భావించి అన్ని వేడుకలు రద్దు చేసుకున్నాం. దాంతో మా నాన్నన్నో, మా మామయ్యనో బాధితుల వద్దకు పంపించాలని నిర్ణయించుకున్నాం.

ఇంత బాధాకరమైన ఘటన జరిగినప్పుడు మనం ఏం చేద్దాం అని సుకుమార్ తో కూడా చర్చించాను. నేను, నువ్వు, మైత్రీ మూవీస్ సంస్థ ఒక పెద్ద మొత్తం ఆ అబ్బాయి పేర ఫిక్స్ డ్ చేద్దామా అని మాట్లాడుకున్నాం. ఆ అబ్బాయికి ఫిజియోథెరపిస్ట్ ను కూడా ఏర్పాటు చేద్దామనుకున్నాం. ఆ అబ్బాయి వయసంత పిల్లవాడు నాక్కూడా ఉన్నాడు. ఓ తండ్రిగా ఆ బాధ ఏంటో నాకు తెలుసు. ఏదేమైనా ఆ రోజు జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం" అని అల్లు అర్జున్ తన మనోభావాలను మీడియా ఎదుట పంచుకున్నారు.

# పుష్ప-2 సినిమాతో ఆఖరు... అవన్నీ ఆపేస్తున్నాం: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాలుడు శ్రీతేజ్ ను తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సాయంత్రం పరామర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడారు. పుష్ప-2 ప్రీమియర్ షో చూసేందుకు రేవతి అనే మహిళ తన భర్త, కుమారుడితో శ్రీతేజ్ థియేటర్ వద్దకు వచ్చారని, అదే సమయంలో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూసేందుకు జనం ఎగబడ్డారని కోమటిరెడ్డి వెల్లడించారు. ఈ తొక్కిసలాటలో రేవతి, అమె కుమారుడు కిందపడిపోయారని... రేవతి మృతి చెందగా, శ్రీతేజ్ బాగా దెబ్బలు తగిలాయని వివరించారు. ఇంత జరిగినా హీరో గానీ, నిర్మాత గానీ ఏమీ పట్టించుకోకుండా వెళ్లి థియేటర్ బాల్కనీలో కూర్చుని సినిమా చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు.

థియేటర్ బయట పరిస్థితి ఏమీ బాగా లేదు సార్... మీరు వెళ్లిపోండి అని ఏసీపీ చెప్పినా వినిపించుకోకపోవడంతో, డీసీపీ వెళ్లి గట్టిగా మందలింపు ధోరణితో చెప్పాల్సి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ, సినిమా అయిపోయే దాకా చూసి, మళ్లీ వాహనం రూఫ్ టాప్ నుంచి చెయ్యి ఊపుకుంటూ వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

"అక్కడ రేవతి, ఆమె బిడ్డ పరిస్థితి గురించి సినిమా వాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. సినిమా చూడ్డానికి వచ్చిన వాళ్లు స్పందించడంతో, ఆమెను, ఆమె కొడుకును ఆసుపత్రికి తరలించారు. రేవతి చనిపోయింది. ఆమె కొడుకు చికిత్స పొందుతున్నాడు. ఇవాళ ఆ బిడ్డను చూసేందుకు ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్లతోనూ, ఆసుపత్రి యాజమాన్యంతోనూ మాట్లాడాను. వెంటిలేటర్ తీసేసి, గొంతు వద్ద రంధ్రం చేసి శ్వాస అందిస్తున్నారు. పైపుల ద్వారా ఆహారం అందిస్తున్నారు... అబ్బాయి చాలా బలహీనంగా ఉన్నాడు. మృతి చెందిన రేవతికి ఆత్మశాంతి కలగాలని, ఆమె కుమారుడు త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. ఆ రోజున పోలీసుల అనుమతి లేకుండానే చిత్రబృందం థియేటర్ వద్దకు వచ్చింది. హీరో కాన్వాయ్ తో పాటు అనేకమంది బౌన్సర్లు థియేటర్ వద్దకు వచ్చారు. ప్రేక్షకులను బౌన్సర్లు నెట్టివేశారు. ఇక మీదట సినిమాల ప్రీమియర్ షోలకు అనుమతిచ్చే విషయంపై సమీక్ష చేపడతాం. ఎంత బడ్జెట్ పెట్టి సినిమా తీసినా, టికెట్ల రేట్లు పెంచుకోవడంపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటాం. దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిందా? లేక, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిందా? లేకపోతే, డ్రగ్స్ మీద, ఇతర సమస్యల మీద ప్రజలకు సందేశం ఇచ్చే సినిమానా? అనే విషయాలు ఆలోచించి, అది కూడా నామమాత్రంగానే టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తాం. బెనిఫిట్ షోలకు అనుమతించే ప్రశ్నే లేదు. ఇలాంటివన్నీ పుష్ప-2తోనే ఆపేస్తున్నాం. పుష్ప-2 చిత్రం బాగుంటే అందరూ చూడండి... నేను కూడా చూశాను. ఇకపై దేవుళ్ల సినిమాలు, చరిత్రకు సంబంధించిన సినిమాలు, రాజుల సినిమాలు, తెలంగాణ ఉద్యమ సినిమాలు తప్ప ఇతర తెలుగు సినిమాలు చూడదలచుకోలేదు. ఎందుకంటే... మూడున్నర గంటలు ఉండే సినిమా చూసే బదులు చాలా పనులు చేసుకోవచ్చు. ఆ సినిమా చూసిన తర్వాత మన యువకులు కూడా చెడిపోతారు" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

# మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం: పవన్ కల్యాణ్

వ్యాఖ్యానించారు. "ఇందాక పాత్రికేయ సోదరులు అడుగుతున్నారు.... ఈ పార్లమెంటు స్థానం మీ కూటమికి దక్కలేదు కదా అన్నారు. వాళ్లకి నేను ఒకటే చెప్పాను... మాకు ఓట్లు వేయని ప్రజల కోసం కూడా మేం పనిచేస్తాం... మేం ఓట్ల కోసం ఇలా చేయడం లేదు... ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.105 కోట్లు ఖర్చు పెడితే లబ్ధి పొందేది 4,500 మంది గిరిజనులు మాత్రమే... పైగా వాళ్లు మాకు ఓట్లు కూడా వేయలేదు... అభివృద్ధే మాకు ముఖ్యం అని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని స్పష్టం చేశారు.

# అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ: హరీశ్ రావు సవాల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి గోబెల్స్ ను మించిపోయాడని అన్నారు.

"కాంగ్రెస్ మంత్రులు ఒక్కరూ సరైన మాట మాట్లాడరు... జూపల్లి రూ.8 లక్షల కోట్లు అంటాడు, ముఖ్యమంత్రేమో రూ.6 లక్షల కోట్లు అంటాడు... ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రేమో ఒకరోజు రూ.7.11 లక్షల కోట్లు అంటారు, మరుసటిరోజు అసెంబ్లీకి వచ్చి రూ.6.70 లక్షల కోట్లు అంటారు... అసలు కథ ఏంటంటే... ఆ అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే. ఇదే మాట నిన్న నేను అసెంబ్లీలో కూడా చెప్పాను. అప్పు ఉన్నది రూ.4.17 లక్షల కోట్లే... ఇది తప్పు అయితే, ఎలా తప్పో చెప్పండి అని నిలదీస్తే... డిప్యూటీ సీఎం నోరు విప్పకుండా తలదించుకుని సభ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు కూడా అప్పు మీద చర్చించడానికి నేను రెడీ" అంటూ కాంగ్రెస్ సర్కారుకు సవాల్ విసిరారు.అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ఒక్క నిజం కూడా చెప్పలేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ టి.హరీష్ రావు పేర్కొన్నారు. అబద్ధాలు చెప్పడంలో సిఎం.. గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కారని ఎద్దేవా చేశారు. మూసీ కాలుష్యం కంటే ముఖ్యమంత్రి నోటి కాలుష్యం ఎక్కువైపోయిందని విమర్శించారు. రెండు గంటల సిఎం ప్రసంగంలో రైతుభరోసా ఎప్పుడిస్తారో చెప్పలేదని అన్నారు. బిఆర్ఎస్ఎల్‌పి కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎంఎల్ఎలు కాలేరు వెంకటేష్, కె.పి.వివేకానంద, చింత ప్రభాకర్‌లతో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రసంగం తీరు.. మైకులో రంకెలు వేసి, గజ్జెల లాగేసుకుని.. పోతురాజు తీరుగా పడేల్ పడేల్‌మని ఆయనది ఆయనే కొట్టుకుని పారిపోయినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. సిఎం పదేండ్ల పాట తప్ప కొత్తగా చెప్పింది లేదని, చేసింది అంతకన్నా లేదని అన్నారు. సబ్జెక్ట్ లేనోడికి వదురుడు ఎక్కువ.. చేతగానోడికి ఏతులెక్కువ అని సెటైర్ వేశారు.

ముఖ్యమంత్రిగా మైక్ దొరకడమే రేవంత్ రెడ్డికి ఉన్న అనుకూలత అని పేర్కొన్నారు. అదే మైక్ తమకు ఇవ్వ వద్దని ముఖ్యమంత్రే స్పీకర్‌కు చెప్పారని ఆరోపించారు. ఇప్పటికే చాలా అబద్ధాలు చెప్పా.. బిఆర్ఎస్‌కు మైక్ ఇస్తే.. తన అబద్ధాలను బయటపెడతారంటూ.. మైక్ ఇవ్వద్దని పరోక్షంగా స్పీకర్‌కు చెప్పి బయటకు పారిపోయాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి తెలిసింది గోరంత అని%ొ%ఆయన చెప్పేదంతా అబద్ధాలే అని పేర్కొన్నారు. అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. అసెంబ్లీలో కూడా అబద్ధాలతోనే పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో సిఎం ఒక్కటన్నా నిజం చెప్పారా..? అని నిలదీశారు. ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి గొంతు చించుకోవడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. రేవంత్ అబద్ధాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఆ దేవుడే కాపాడాలేమో అని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం గ్రాఫ్ పడిపోయింది**

ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని హరీష్‌రావు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు ఈ సిఎం.. ప్రారంభోత్సవాలు చేస్తున్నారన్నారు. మూసీ మురికి కూపంగా మారేందుకు కారణం కాంగ్రెస్ పార్టీ అని, మూసీ పరివాహకంలో తమతో కలిసి పాదయాత్ర చేసేందుకు సీఎం సిద్ధమా..? అని సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక.. అప్పులు కారణంగా చూపిస్తున్నారని ఆరోపించారు.

**రైతు భరోసా ఎప్పుడిస్తారో చెప్పలేదు**

రేవంత్ రెడ్డి చేసిన రెండు గంటల ప్రసంగంలో రైతు భరోసా ఎప్పుడిస్తారో..? ఎంత ఇస్తారో..? ఒక్క ముక్క కూడా చెప్పలేదని హరీష్‌రావు విమర్శించారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును కడితే రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఆయన మాట నమ్మి చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా ఉన్న రుణాన్ని కట్టేశారని, కానీ వాళ్లకు రుణమాఫీ ఎప్పుడు చేస్తావని ప్రశ్నించారు. గత నెల 30వ తేదీన మహబూబ్‌నగర్ వెళ్లి సిఎం నిధులు విడుదల చేశానని చెప్పాడన్నారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క రైతు బ్యాంకులో ఆ డబ్బు జమ కాలేదని అన్నారు. రాష్ట్ర అప్పుల విషయంలో తాము ప్రభుత్వం నోరు మూయించామని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన అబద్ధాలను లెక్కలు,అంకెలతో సహా చూపించి, అప్పు రూ.4.17 లక్షల కోట్లే అని బల్లగుద్ది చెప్పి ప్రభుత్వం నోరు మూయించామని అన్నారు.

# భూ భారతి కాదు భూ హారతి : ఎంఎల్‌సి కవిత

పరిష్కరించుకొని ముందుకెళ్లాలి. కానీ ఆ వ్యవస్థనే రద్దు చేయడం సరికాదు. ధరణిలో కుట్ర జరిగిందని ప్రభుత్వం చెప్పడం దారుణం. తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉండగా అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు చేస్తున్నారు. మరో 17.8 లక్షల ఎకరాల భూమి వివాదాల్లో ఉంది. గతంలో కౌలుదారులు కేసులు వేస్తే 20 నుంచి 25 ఏళ్ల పాటు రైతులు కోర్టుల చుట్టు తిరగాల్సి వచ్చేది. కెసిఆర్ రైతుకు మాత్రమే భూమి యాజమాన్య హక్కు ఉండేలా చేశారు. రైతుల భూమికి భద్రత కల్పించింది కెసిఆర్. ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కారమయ్యాయి. 100 రోజుల్లో దాదాపు 35749 ఉద్యోగులు రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేశారు. అనంతరం భూమి వివరాలను ధరణిలో ఎక్కించారు. ధరణి కన్నా ముందు చార్మినార్ కూడా రిజిస్ట్రేషన్ చేసే పరిస్థితి ఉండేది. బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణితో ప్రభుత్వ భూములను కాపాడింది. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత ఒక్క గుంట ప్రభుత్వ భూమి కూడా అన్యక్రాంతం కాలేదు. భూ రిజిస్ట్రేషన్ల వ్యవస్థను బిఆర్ఎస్ సర్కార్ ప్రజలకు చేరువ చేసింది. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకేసారి చేయడం వల్ల పని 42 నిమిషాల్లో పూర్తయ్యేది. భూరికార్డుల సరిగ్గా ఉండడం వల్ల భూములు రేట్లు పెరిగి, రాష్ట్ర సంపద పెరిగింది. మ్యాన్యువల్ పహాణీల వల్ల పలు వివాదాలు ఏర్పడేవి. ధరణి పోర్టల్ ఆ సమస్యను తీర్చింది.

భూరికార్డులు, యాజమానుల పేర్లు స్పష్టంగా ఉండడం వల్ల రైతులకు రైతు బంధు అందింది. దాదాపు 66 లక్షల మందికి రైతులకు రైతు బంధు అందించాం. గతంలో పంట రుణాలు వచ్చేవి కావు. ధరణి వచ్చిన తర్వాత బ్యాంకులు పంటలకు లోన్స్ ఇవ్వడం మొదలుపెట్టాయి. తద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి రైతులు విముక్తి కల్పించాం. ధరణి పోర్టల్ ముందు లక్షలాది మంది ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురయ్యారు. భూదాన్, అటవీ, ప్రభుత్వం భూములు అన్యక్రాంతం కాకుండా ఉండేందుకు వాటిని పార్ట్ బీలో చేర్చాం. ఎంజాయ్‌మెంట్ సర్వే చేయిస్తామని ప్రభుత్వం చెబుతోంది. పల్లెలు ప్రశాంతంగా ఉండాలంటే ఎంజాయ్ మెంట్ సర్వే తేనెతుట్టెను కదిలించొద్దు. మళ్లీ 32 కాలమ్‌లతో పహాణీలను రాయడం మొదలుపెడితే మళ్లీ పాత వ్యవస్థ వస్తుంది. రైతుల మధ్య వివాదాలు తలెత్తి కేసుల భారం, ఆర్థిక భారం అవుతుంది. ఒకే సారి కాకుండా దశల వారీగా రీసర్వే చేయాలి. ఎవరూ ట్యాంపర్ చేయడానికి వీలు లేకుండా పాస్ బుక్‌లు ఉన్నాకా భూధార్ కార్డు అవసర ఏంటి ? ఖాతా నెంబరు ఉన్న తర్వాత భూదార్ నెంబరు ఎందుకన్నది ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి.ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. హైదరాబాద్ చుట్టుముట్టున్న ఆబాదీ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దల కన్ను పడిందని ప్రచారంలో ఉంది. భూభార తి వల్ల తప్పు జరిగితే ప్రభుత్వ ఉద్యోగులకు శిక్ష వేస్తామని భయపెట్టడం సరికాదు. భూభారతిలో కౌలుదారులు, అనుభవదారుల కాలమ్ పెట్టే ఆలోచనపై వెనక్కి తగ్గాలి. కౌలుదారులను వేరే విధంగా ఆదుకోవాలి' అని ఎంఎల్‌సి కవిత అన్నారు.

# డోలీ మోతలకు ఇక మన్యం దూరం

గిరిజనులు పడే వ్యథను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులతో మాట్లాడుతూ, ఏటా రూ.50కోట్ల బడ్జెట్తో మన్యంలోని రోడ్లను అనుసంధానం చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పాడేరు, రంపచోడరం. అన్ని ప్రాంతాలను అనుసంధానం చేయటానికి రూ. 350 కోట్లు తో ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. అన్ని పనులు చేస్తాం, మీ సహకారం కావాలి. ఈ విజయనగరం జిల్లా చూస్తుంటే, అడవుల్లో ఇంత సుందర ప్రాంతంలో పుట్టిన మీరు అదృష్టవంతులు. మిమ్మల్ని చూసి అసూయ కలిగింది.

మీకు బడి కావాలి. ముందు చదువు. తరువాత భగవంతుడు గుర్తుకు వస్తాడు. అప్పుడే గుడి. నిరంతరం మీకు అందుబాటులో ఉంటాను. వర్షంలో తడుస్తున్నారు. రోడ్డులేక బాధ పడుతున్నారు. మీరు పడిన బాధను స్వయంగా తెలుసుకున్నాను. మీకోసం పని చేసే సమూహాన్ని గెలి పించారు. ఐ లవ్ యూ టూ. మీకు చెప్పినంత ఐలవ్ యూ నా బిడ్డలుకు చెప్పలేదు, అని పవన్ కళ్యాణ్ అనగానే యువత కేరింతలు కొట్టారు. అధికారం ఉన్నా లేకపోయినా మీ ప్రేమ కు రుణగ్రస్తుడిని. అందుకే భగవంతుడిని ప్రార్థించాను, . దారిలో వస్తూ కష్టాలు తీర్చే శక్తి ఇవ్వండి అని సవర పూలమాంబ తల్లిని అడిగా అని పవన్ కళ్యాణ్ అన్నారు.


మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
ఆదివారం 22 డిసెంబర్ 2024

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న హఫీజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 21:** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని డబుల్ బెడ్రూమ్ కాలని వాసూలు నేతృత్వంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు చిన్నారుల ఆట పాటలతో సందడిగా కొనసాగింది, కార్యనిర్వహకులు సుధీష్ కాలని అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్ ప్రసంగిస్తూ పవిత్రమైన ఏసుక్రీస్తు జన్మదిన సంబరాల్లో భాగంగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో మతాల అతీతంగా కాలని వాసులందరు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఐకమత్యంతో అన్నీ పండుగలు చేసుకోవాలని కోరుకుంటున్నాను అనీ తెలియచేసారు కార్యక్రమంలో పాస్టర్ రమేష్ , డబుల్ బెడ్రూమ్ కాలని అసోసియేషన్ సభ్యులు స్థానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.

# ఆలయంలో కొలువుదీరిన పున ప్రతిష్టాపన దేవతల ఉత్సవవిగ్రహాలు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 21 :**నిర్మల్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ పాపహారేశ్వర ఆలయ శిఖర,ఉత్సవ విగ్రహ పున ప్రతిష్టాపన మహోత్సవాలు మొదటిరోజు వేద మంత్రోచ్ఛరణాల మధ్య వైదిక బృందం,పలుగుట్ట మంగి.రాములు మహారాజ్ ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా విశేష పూజలు జరిగాయి.ఆలయంలో గణపతి,సంతాన నాగేంద్రుడు, అన్నపూర్ణ,నందీశ్వరుడు, కాలభైరవుడు,వీరభద్రుడు, బలిపీఠాలు,నవగ్రహాలు,ధ్వజ శిఖర ప్రతిష్టాపన వంటి దేవత ఉత్సవమూర్తులకు గోదావరి నీటి జలాలతో అభిషేకం,అర్చన చేసిన అనంతరం స్వామివారికి సాంప్రదాయ పూజలు ఆగమశాస్త్రం ప్రకారంశివుడికిరుద్రాభిషేకం,బిల్వర్చన,చండీ హెూమం,వంటి విశేష పూజలను నిర్వహించారు.మొదటిరోజు శ్రీ పాపహారేశ్వర ఆలయంలోని అర్చక వైదిక బృందం వేకువజామున మంగళచరణం,ధజారోహణం గణపతి,గౌరీ,స్వస్తి వుణ్యావాచనము,వంచగవ్యప్రశానం,రక్షాబంధనం,రుత్విక్,వరణం,అఖండ దీపస్థాపన,గోపూజ,యాగశాల ప్రవేశం,పున గణపతి పూజ,పంచాచార్య నవగ్రహ,చతుషష్ఠి,హారతి,వేదోపచారములు నిర్వహించారు.భక్తులకు మాజీ సర్పంచ్.శైలజ సతీష్ రావు ఉచితంగా అన్నదాన ప్రసాదం అందజేశారు.

# ఏమోర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని కలిసిన హల్ హేవు యూనియన్ నాయకులు



**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 21:**హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హేవు ) వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హేవు యూనియన్ నాయకులు ఏమోర్ హాస్పిటల్ ను సందర్శించాము.హల్ కు నూతనంగా నాలుగు హాస్పటల్స్ ఎంప్యానెల్ అయినా సందర్భంగా కూకట్పల్లి వై జంక్షన్ వద్దనున్న ఏమోర్ హాస్పిటల్ ను సందర్శించి ఎండీ కిషోర్ రెడ్డిని మెడికల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసాము. వారితో హల్ నుండి వచ్చే ఎంప్లాయిస్ అధికారుల డిపెండెంట్స్ పేషెంట్స్ కు అన్ని రకాల మెరుగైన సేవలు అందించాలని వారికి తెలిపాము. వారు స్పందిస్తూ పేషెంట్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని హామీ నిచ్చారు.మా దగ్గర అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వైసెప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింటసెక్రటరీ వెంకటపతి, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్



**గొల్లపెల్లి (మన వెలుగు) డిసెంబర్ 21 :**తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని వచ్చే అన్ని పిర్యాదులను స్వతరమే పరిష్కారించాలని సిబ్బందికి ఆదేశించారు.గొల్లపెల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే అన్ని పిర్యాదు లను స్వతరమే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. సమయపాలన పాటించాలని కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆర్డీవో మధుసూదన్ డీపీఓ రాఘవరాన్ తహసీల్దార్ వరంధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్బంగా ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ఉత్పత్తులు



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 21 :**శిల్పారామం మాదాపూర్ లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ఉత్పత్తులు ఉదయం 10 .30 నుండి రాత్రి 8 .00 గంటల వరకు అందుబాటులో ఉంటారు. వివిధ రాష్ట్రాలనుండి విచ్చేసిన చీరలు గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, వరంగల్ దార్రిస్ , శ్రీకాళహస్తి చెక్క బొమ్మలు , టెర్రకోట, వుడ్ కార్వింగ్,గుజరాత్ డ్రెస్సెస్, బ్యాగ్లు మొదలైన వారు అందుబాటులో ఉంటారు. రిచ్మండ్ ,వర్జీనియా యునైటెడ్ స్టేట్స్ నుండి విచ్చేసిన అమేయ కింగ్ బృందం అనూష , ఉదితా, వింధ్య, కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.
సిద్దేంద్ర శృతి, హనుమాన్ చాలీసా, తిల్లాన, మంగళం లాస్య దృత వారు మోహినియాట్టం మరియు ఒడిసి నృత్య ప్రదర్శనలో చౌల్కెట్టు, నమ్మి, బసంత్ పల్లవి, వక్రతుండ, ధనశ్రీ తిల్లాన మొదలైన అంశాలను ప్రదర్శించారు.

# పోటాపోటీగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 21 :**ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్ మనసున్న మారాజు పేదల పక్షపాతి సంక్షేమ పథకాల సృష్టికర్త మా జగనన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో వైయస్సార్ విగ్రహం దగ్గర వైయస్సార్ వీరాభిమాని వెంకటేశ్వర్లు( వైయస్) ఆధ్వర్యంలో వైసీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. నాకు వైయస్ అంటే ప్రాణం వైయస్ కుటుంబానికి నేను విధేయుడుగా ఉంటూ ప్రగతి నగర్ లో వైఎస్ఆర్ కుటుంబానికి ఏ కార్యక్రమం అయినా ముందుండి చేయడానికి వెనుకాడనని వైయస్ తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత , పేదల పక్షపాతి, జనహృదయనేత జగన్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోనరసింహారాజు, వేణుగోపాల్ రెడ్డి , లక్ష్మణ్ మహంతి , కృష్ణ , జయరాం రెడ్డి, భాస్కర్ , అంజిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , కృష్ణమూర్తి ,అమర్నాథ్ రెడ్డి, లక్ష్మాజీ , విశాఖ , కృష్ణారెడ్డి, వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,శేఖర్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు




**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 21 :**బాలానగర్ సీఐ నర్సింహా రాజు నెత్రుత్వంలో ఇటీవల నిర్వహించిన ప్రార్థన మందిరాలలో సీసీటీవీల ప్రాముఖ్యత అవగాహనా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఫిరోజ్గూడ లోని జామియా మసీద్ ఇ- అన్వర్ఉఇస్లాం వారు సమాజ భద్రతలో భాగంగా 8 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం సీఐ నర్సింహా రాజు సెక్టార్ ఎస్ఐ సుభాష్ తోకలసి వాటిని ప్రారంభించారు మసీద్ పెద్దలను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రార్థన మందిరాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం భద్రతను పెంచడమేనని తెలిపారు. ప్రార్థన మందిరాలు తరచుగా పెద్ద సమూహాలను ఆకర్షిస్తాయన్నారు, ముఖ్యంగా మతపరమైన పండుగల సమయంలో, ఇవి అధిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు కావునా భద్రత కీలకమని సూచించారు. అంతేకాక సమాజ భద్రతలో భాగంగా ప్రతి మతానికి చెందిన ప్రార్థనా మందిరాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ఖదీర్, సుధాకర్ రెడ్డి, మసీద్ పెద్దలు ఏం.డి. బాషా, షార్ఫుద్దీన్, ఇలియాజ్, మాసూద్ అహ్మద్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 21 :**వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసు ల్లో కొడుకులు,కోడళ్ళు,కూతుర్లు,మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో పెగడపల్లి మండలం దివికొండ గ్రామానికి చెందిన ఏనుగందుల వెంకటి,పెగడపల్లి మండలం మ్యాక వెంకయ్యపల్లి గ్రామానికి చెందిన మ్యాక సుగుణమ్మ, జగిత్యాల పట్టణంకు చెందిన బొల్లారపు నర్సమ్మ ల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను,కోడళ్లను ఆర్డీవో విచారించారు.తమ కుమారులనుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు, కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు.అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల,కోడళ్ల,కూతుర్ల, వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు.అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను,హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ



విచారణ లో ఆర్డీవో కార్యాలయ ఏవో.తఫజుల్ హుస్సేన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వనాథం, వెల్మల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్. ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.



# అష్ట ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 21 :**ముధోల్ మండలంలోని ఎంపీపీఎస్ ,జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవాన్ని(ఫుడ్ ఫెస్టివ ల్) శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మంచి పోషక విలువలు కలిగిన వివిధ ఆహార పదార్థాలను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు.తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మని,విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన కల్పించామని ఎం ఈ ఓ రమణ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి,తెలిపారు. ఈ కార్యక్ర మం లో ఉపాధ్యాయులు సునంద దేవి, గంగాధర్, వేణు గోపాల్ శ్రీనివాస్, నవీన్, దేవన్న, సురే ష్, రామ్ మోహన్,తల్లిదండ్రు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రబింద్రా శిశుమందిర్లో గణిత దినోత్సవ వేడుకలు



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 21 :**మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాల- శ్రీసరస్వతీ శిశు మందిర్ లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితిగా వస్తుంది. గణిత దినోత్సవంలో భాగంగా విద్యార్థులు-విద్యార్థిని లు తయారుచేసి ప్రదర్శించిన నమూనాలు-చార్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల్లో గణిత శాస్త్రం పట్ల అభిరుచిని పెంపొందించేందుకు గణిత శాస్త్ర ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గణిత శాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీమ్రావు దేశాయ్, పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, సహకారదర్శి వేద్పాటక్ నిషికాంత్, కమిటీ సభ్యులు దర్బార్ నవీన్, ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇంచార్జ్ దేవేందర్ చారి, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 21 :**మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల)లో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పోషక వర్గ సమావేశంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థినిలు పలు రకాల తెలంగాణ వంటకాలను-తీపి వంటకాలను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. విద్యార్థినిలు పోషకులు ఉపాధ్యాయులు ఆస్వాదించి వంటకాల పట్ల సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీతా విద్యార్థినిలు రుచికరమైన వంటకాలను సంప్రదాయ పద్ధతులలో తయారుచేసి ప్రదర్శించడం ఒక గొప్ప విషయమని ఎప్పటికీ మర్చిపోలేరని భవిష్యత్తులో సంసార జీవితంలో వంటకాల పట్ల ముందుకెళ్తారని సంస్కృతి సంప్రదాయాలను కాపాడడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని తెలిపారు. వంట చేయడం పట్ల విద్యార్థిలకు ఆసక్తి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కవితా, నీరజ, అంజుమ్ పర్వీన్, స్వర్ణలత, షహీద్ పర్వీన్, కవిత యాదవ్, కే. గంగాధర్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# టీవి ఎలక్ట్రానిక్ యూనియన్ నూతన కార్యవర్గం



**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) డిసెంబర్ 21 :**మెట్ పల్లి పట్టణంలోని కాశీ బాగ్ లో టీవి ఎలక్ట్రానిక్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాటికొండ శ్రీనివాస్ (లలిత ఎలక్ట్రానిక్), గౌరవ ఉపాధ్యాక్షుడిగా గుంటుక వాసుదేవ్ (ఆకాశవాణి ఎలక్ట్రానిక్), ఉపాధ్యాక్షులుగా మాస రాజేందర్, రంగు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వద్దెపెల్లి శివ కుమార్, సహాయ కార్యదర్శిగా మద్దెనపల్లి పవన్, క్యాషియర్ గా అన్నందాసుల సంతోష్, కార్యవర్గ సభ్యులుగా అల్లే శ్రీధర్,గంగుల ప్రభాకర్, సంకు నరేష్, సదుల రాజేందర్, సంతోష్, సురేష్,ముఖ్య సలహాదారులుగా అడెపు వెంకటస్వామి, సంకు రాంచందర్, బోగ రాజగంగారం, ఎండి షామి, కట్టెకొల రాజగంగారాం లను ఎన్నుకున్నారు.

# రెండు రాష్ట్రాల మధ్య ముదిరిన వివాదం.. రచ్చకు కారణం ఏంటంటే..?




**తమిళనాడు:** తమిళనాడు సరిహద్దు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలకు పర్యావరణానికి హాని కలిగించే రహస్య డంపింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గుర్తించింది. మేరకు కేరళ ప్రభుత్వానికి కోర్టు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. వ్యర్థాలను వెలికితీయాలని లేదా సురక్షితమైన ప్రాంతాల్లో పారవేయడం కోసం తమిళనాడులోని కామన్ బయోమెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీతో ఒప్పందం కుదుర్చుకోవాలని బెంచ్ కేరళకు సూచించింది. %దక్షణాదిన మరో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ముదురుతోంది. ఇప్పటిదాకా తమిళనాడు %-% కర్ణాటక మధ్య కావేరి జలాల విషయంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న పరిస్థితి నెలకొని ఉన్న విషయం తెలిసిందే..! తాజాగా తమిళనాడు %-% కేరళ మధ్య మరో వివాదం రాజుకుంది. కొద్ది నెలలుగా రెండు రాష్ట్రాల మధ్య మొదలైన సమస్య, ఇప్పుడు కేంద్రం దాకా వెళ్ళింది. ఇంతకీ కేరళ %-% తమిళనాడు మధ్య మొదలైన ఆ రచ్చకు కారణం ఏంటో తెలుసుకుందాం..!ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న విషయం ఏంటంటే మెడికల్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయడం. ఆసుపత్రిలో చికిత్స అనంతరం మిగిలిపోయిన మందులు, సర్జరీ తర్వాత తొలగించిన మానవ అవయవాలు.. ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలు వాటిని డిస్పోస్ చేసేందుకు పలు ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇస్తుంటాయి. అయితే ఆ ఏజెన్సీలు మెడికల్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేసి చేతులు దులిపేసుకుంటూ కాసులు దండుకుంటున్నాయి. అలాగే మరికొన్ని ఆస్పత్రులు నేరుగానే ఇలాంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటాయి.ఇప్పుడు ఇదే అంశమై రెండు రాష్ట్రాల మధ్య వివాదం మొదలై రచ్చకు దారితీసింది. కేరళ నుంచి మెడికల్ వేర్దాలు తమిళనాడులోని పలుచోట్ల వదిలేసి వెళ్లిపోవడం చాలా రోజులుగా జరుగుతుంది. కేరళలోని తిరువనంతపురం రీజినల్ క్యాన్సర్ సెంటర్ కు చెందిన ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను తిరునల్వేలి జిల్లాలోని కొడెక్క నల్లూరు నడుక్క నల్లూరు, పాలవూరు కొండనగరం ప్రాంతాల్లో పడేసి వెళుతున్నట్లు స్థానికులు గుర్తించారు. పలుమార్లు అడ్డు చెప్పినా, ఏం పట్టనట్లు యథావిధిగా వ్యర్థాలను వదిలి వెళ్తున్నారు.ఈ విషయంపై స్థానికుల్లో చాలా రోజులుగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాల్లో నిత్యం ఇదే విధంగా ఆసుపత్రి నుంచి వ్యర్థాలు పడేసి వెళ్లడంపై అనారోగ్యానికి కారణమవుతుందని స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఆందోళనలు చేపట్టాయి. చాలా రోజులుగా జరుగుతున్న ఈ విషయంపై తమిళనాడు ప్రభుత్వం కూడా స్పందించి, కేరళ ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో ప్రస్తావించింది. అయినా మెడికల్ వ్యర్థాలను పడేయడం అనేది జరుగుతూనే ఉంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసులు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు.మరోవైపు గ్రీన్ ట్రిబ్యునల్ బోర్డు కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని మూడు రోజుల్లో వ్యర్థాలను తొలగించాలని కేరళ రాష్ట్ర కాలుష్య నియంత్ర మండలిని ఆదేశించింది. డిసెంబర్ 23 లోగా ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ట్రిబ్యునల్ ఆదేశించింది. ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను ఇలా పడేసి వెళ్లడంపై చెరువు అనంతపురం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్పై చర్యలు తీసుకోవాలని కేరళ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే ఫిర్యాదు చేసింది.గ్రామీణ ప్రాంతాలకు సమీపంలో వ్యర్థాలు వేయడంతో స్థానికులు రోగాల పాలవుతున్నారు. అటు అటవీ ప్రాంతంలో ప్రమాదకరమైన వ్యర్థాలను పడేయడంతో వన్యప్రాణులకు సైతం ప్రమాదం ఏర్పడుతోంది. ఇదే విషయమై తమిళనాడు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కేరళ ప్రభుత్వం తీరుపై సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు కూడా ఫిర్యాదు చేసింది.

## స్వామివారిని దర్శించుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 21 :**ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు శనివారం రోజున జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కెలోత్ రాము నాయక్ సతీసమేతంగా వచ్చి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.వీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం ముఖ్య అర్చకులు రమణయ్య సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 21 :**ఆధునిక పద్ధతులలో సాంప్రదాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులకు ఆదేశించారు శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జాతీయ ఆహార భద్రత పథకం 2024 కింది జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యచరణ పై వ్యవసాయ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు మహిళా శక్తి క్యాంటీన్లలో సేంద్రియ ఉత్పత్తుల పదార్థాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు

## నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 21 :**పోలీసులు నీతిని చేసి తో సమయపాలను పాటిస్తే విధిని నిర్వహించడం జిల్లా ఎస్పీ జానకి అన్నారు శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు జీవితంతో క్రమశిక్షణ ఎంత ముఖ్యమైన సమయపాలన పాటిస్తున్న విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు

## బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా భేరి రామచందర్



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 21 :**ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా భేరి రామచంద్ర యాదవ్ నియమితులైనారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు పెద్దలు పూజ్యులు జ్యోతిరావు పూలే ఆశయాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కొమరం భీమ్ ఆశయాలు డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాల కనుగుణంగా రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సేవ చేస్తానని హైదరాబాద్ లింగంపల్లి కి చెందిన భేరి రామచందర్ యాదవ్ అన్నారు. నాపై నమ్మకం ఉంచి పెద్దలు ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ శాశ్వత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్ నాకు అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తూచా తప్పకుండా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రానికి చెందిన పలువురు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ జాతీయ రాష్ట్ర నాయకులు బేరి రామచందర్ యాదవ్ ని ప్రత్యేకంగా అభినందించారు. అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి బేరి రామచందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి



**మెట్ పల్లి (మన వెలుగు) డిసెంబర్ 21 :**పెద్దాపూర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ డి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ డి నాగేశ్వరరావు మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను జగిత్యాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు జిల్లా జడ్జి గారి తో పాటు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీకి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. విద్యార్థు లకు టాయిలెట్స్ మరియు హాస్టల్ వసతిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఉపాధ్యక్షుడు రాంబాబు సెక్రెటరీ వేణు ఏజీపీ ఆఫీస్ న్యాయవాదులు వెంకట నరసయ్య వద్దేపల్లి శ్రీనివాస్ రాంభూపాల్ ప్రవీణ్ మహేష్ శేషు, సత్యం గోపి తదితరులు పాల్గొన్నారు

# టన్నెల్ ఆఫ్ హోప్: ఒక మీటర్ వెడల్పున్న ఈ సొరంగం 4 లక్షల మందిని ఎలా కాపాడింది?





దురదృష్టకర పరిస్థితుల కారణంగా ఊహించని ఘటనలు చాలా జరిగాయి."ఆయుధాలు, ఆహారం, ఔషధం, చమురు పైప్‌లైన్‌లు, హై-వోల్టేజీ కేబుల్స్, టెలిఫోన్ కేబుల్స్, ప్రజలు.." ఇలా 49 ఏళ్ల ఎడిస్ కోలార్ ఓ జాబితాను చెబుతున్నారు."సైనికులు, పౌరులు, గాయపడినవారు, కొన్నిసార్లు మృతదేహాలు కూడా..." అంటూ ఆయన కొనసాగిస్తున్నారు."ఆ సొరంగం గుండా వెళ్ళగలిగేవన్నీ దాదాపు దాని గుండా వెళ్లాయి. అప్పుడు సరజెవో నగరవాసులకు ఉన్న ఏకైక మార్గం ఈ సొరంగం" అని ఆయన చెప్పారు. 1993లో సరిగ్గా తన గ్రాండ్‌పేరెంట్స్ ఇంటి కింద నిర్మించిన ఒక సొరంగం గురించి వివరిస్తూ పై విషయాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

'ద టన్నెల్ ఆఫ్ హోప్' అని పిలిచే ఈ సొరంగాన్ని బోస్నియా రాజధాని సరజెవోలో నిర్మించారు. బోస్నియా యుద్ధం (1992-1995) సమయంలో ఈ సొరంగం కీలకపాత్ర పోషించింది. ఆ యుద్ధం కారణంగా లక్ష మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 22 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. అయితే, ఈ సొరంగం కారణంగా దాదాపు నాలుగు లక్షల మంది ప్రాణాలతో బయటపడగలిగారు. 1990ల ప్రారంభంలో యుగోస్లేవియా విచ్ఛిన్నమైన సమయంలో అత్యంత జాతి వైవిధ్యాన్ని కలిగి ఉన్న బోస్నియా, హెర్జిగోవినా ప్రాంతాలు చాలా తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. బోస్నియా, హెర్జిగోవినాలోని వివిధ జాతులు ఏళ్లపాటు భీకరంగా పోరాడిన తర్వాత 1995లో పశ్చిమ దేశాలు కాల్పుల విరమణను విధించాయి. 1999లో యుగోస్లేవియా తన ఉనికిని కోల్పోయింది. నాలుగేళ్ల బోస్నియన్ యుద్ధకాలంలో బోస్నియా, హెర్జిగోవినా రాజధాని అయిన సరజెవో పూర్తిగా సెర్బియా దళాల నిర్బంధంలో ఉంది.

20వ శతాబ్దంలో ఆధునిక యూరోపియన్ చరిత్రలో ఇదే సుదీర్ఘమైన నిర్బంధం. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో లెనిన్‌గ్రాడ్‌ను నాజీలు 872 రోజుల పాటు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఆ సమయంలో సరజెవోలో నివసిస్తోన్న దాదాపు 4 లక్షల మంది ప్రజల మనుగడకు ఒక మీటరు వెడల్పు, 1.7 మీ. ఎత్తు, దాదాపు 800 మీటర్ల పొడవున్న ఈ సొరంగమే ఏకైక మార్గం. ఈ సొరంగం గుండానే ఆయుధాలు, ప్రజల్ని, సామగ్రిని తరలించారు. మీటర్ల వరకు మాత్రమే సందర్శకులకు అనుమతి ఇస్తున్నారు1993 మార్చి- జూన్‌ల మధ్య ఈ సొరంగాన్ని తవ్వారు. సెర్బియా దళాల ముట్టడితో పూర్తిగా ఒంటరిగా మారిన ఈ నగరాన్ని ఐక్యరాజ్య సమితి నియంత్రణలో ఉన్న ఎయిర్‌పోర్ట్ ప్రాంతంతో అనుసంధానించాలనే లక్ష్యంతో ఈ సొరంగాన్ని నిర్మించారు. నగరవాసులే పారలు, గడ్డపారలతో ఈ సొరంగాన్ని తవ్వారు. ఈ సొరంగం నిర్మాణానికి ముందు, ఆ నగరంలోకి వెళ్లడానికి, అక్కడి నుంచి బయటకు రావడానికి అందుబాటులో ఉన్న ఏకైక మార్గం ఎయిర్‌పోర్ట్ రన్‌వే. ఇది చాలా ప్రమాదకరమైనది. ఈ మార్గం స్నైపర్‌లకు లక్ష్యంగా ఉండేది. ప్రస్తుతం ఈ సొరంగాన్ని ఒక మ్యూజియంగా మార్చారు. పర్యాటకులు సొరంగంలో కేవలం 20 మీటర్ల పొడవు వరకే సందర్శించగలరు. అయినప్పటికీ ఇది ఇప్పటికీ బోస్నియా, హెర్జిగోవినాలో ఎక్కువగా సందర్శించే ప్రదేశాలలో ఒకటిగా ఉంది.

ఫొటో క్యాప్షన్,టన్నెల్ ఆఫ్ హోప్ నిర్మించిన ప్రాంతంలోని ఇంటి పెరట్లో చిన్నతనంలో ఎడిస్ ఆడుకున్నారుతమ ఇంటి కింద సొరంగం నిర్మించినప్పుడు ఎడిస్ కోలార్ వయస్సు 18 ఏళ్లు."మా ఇల్లు వీధి చివరలో ఉన్నందున, యుద్ధం మొదలైనప్పుడు మొదట మా ఇంటిపైనే దాడి జరిగింది. విమానాశ్రయానికి కూడా మా ఇల్లు దగ్గరగా ఉండేది. అందువల్ల సొరంగం నిర్మాణానికి అత్యంత అనుకూలమైన ప్రదేశం కూడా ఇదేనని భావించారు" అని ఆయన వివరించారు.

తన ఇంటిపై బాంబు దాడి జరిగిన తర్వాత తండ్రితో పాటు సైన్యంలో చేరాలని ఎడిస్ నిర్ణయించుకున్నారు. వారు లేని సమయంలోనే ఆ ఇంటి కింద సొరంగం నిర్మాణం మొదలైంది. నాలుగు నెలల్లో సొరంగం తవ్వారు. దీనికోసం దాదాపు 300 మంది ప్రజలు పగలు రాత్రీ కష్టపడ్డారు. ఫొటో క్యాప్షన్,మ్యూజియంలోని కొంత భాగానికి ఎడిస్ బామ్మ గౌరవార్థం 'గ్రాండ్‌మా సిదాస్ రూమ్' అని పేరు పెట్టారుయుద్ధం జరిగినంత కాలం తన గ్రాండ్ పేరెంట్స్, సొరంగానికి దగ్గరలో ఉన్న అదే ఇంట్లో గడిపారని ఎడిస్ వివరించారు. వారు నివసించిన గది ఇప్పుడు మ్యూజియంలో భాగంగా ఉంది. ఆయన బామ్మ గౌరవార్థం మ్యూజియంలోని ఆ భాగాన్ని 'గ్రాండ్‌మా సిదాస్ రూమ్' అని పిలుస్తున్నారువారి కుటుంబం నేటికీ అదే ప్రాంతంలోని ఒక ఇంట్లో ఉమ్మడిగా నివసిస్తున్నారు. ఎడిస్ అదే మ్యూజియంలో పనిచేస్తున్నారు."ఆ ఇల్లును నేను ఇక నా పుట్టిల్లుగా చూడలేను. అది నేను పని చేసే ప్రదేశం" అని ఎడిస్ అన్నారు."మా ఇల్లు ఉన్న ప్రాంతంలో ఎలాంటి నిర్బంధం లేదు. నా తల్లికి క్యాన్సర్ ఉంది. ఆమెకు చికిత్స అందాలంటే నిర్బంధంలో ఉన్న సరజెవో ఆసుపత్రికి తరలించాలి. అప్పుడు నేను నా తల్లిని ఇదే సొరంగం గుండా ఆ ఆసుపత్రికి తీసుకెళ్లాను. కొన్ని నెలల తర్వాత ఆమె చనిపోయారు. ఆమె మృతదేహాన్ని మళ్లీ అదే సొరంగం ద్వారా మా ఇంటికి తీసుకెళ్లి ఖననం చేశాం" అని ఆయన వివరించారు.

యుద్ధం ముగియడానికి రెండు నెలల ముందు తాను గాయపడ్డానని అప్పుడు తనను కూడా సొరంగం ద్వారానే తరలించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ములుగు: పూలకొమ్మ 'ఎన్‌కౌంటర్'లో ఏడుగురు మావోయిస్టులు మృతి, అనుమానం వ్యక్తం చేసిన పౌరహక్కుల సంఘం సొరంగంలో సులువుగా నడవలేమని ఆయన అన్నారు. అందులో ఎప్పుడూ నడుము లోతు వరకు భూగర్భజలాలు ఉండేవని చెప్పారు."అది చాలా ఇరుకుగా ఉండేది. అన్ని వస్తువులతో చిందరవందరగా ఉండేది. కేబుల్స్, చమురు పైపులు అందులో ఉండేవి. అందుకే జాగ్రత్తగా ప్లాన్ చేసుకొని ఎవరు? ఎప్పుడు వెళ్లాలో నిర్ణయించుకునేవాళ్లమని" ఆయన చెప్పారు. యుద్ధ సమయంలో ఈ సొరంగం స్థానికులకు మాత్రమే కాకుండా స్వతంత్ర బోస్నియా- హెర్జిగోవినా మొదటి అధ్యక్షుడు అలీజా ఇజెట్‌బెగోవిక్ వంటి ముఖ్యమైన వ్యక్తులకు కూడా ఇది ఒక కీలక మార్గంగా ఉపయోగపడింది."అప్పటికే ఆయన వృద్ధుడు. ఆయన శాంతి చర్చలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆయన ఒక కుర్చీలో కూర్చునేవారు. ఆ కుర్చీని ఒక బండిపై ఉంచి సొరంగంలో నెట్టుతూ తీసుకెళ్లేవారు" అని మిథాత్ గుర్తు చేసుకున్నారు. టన్నెల్ ఆఫ్ హోప్ మ్యూజియంలోని ప్రదర్శనలో ఉంచిన వాటిలో ఆ కుర్చీ కూడా ఉంది.

# ట్యాక్స్‌లపై భారత్‌కు వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

%అమెరికా ఉత్పత్తులపై భారత్, బ్రెజిల్ వంటి దేశాలు అత్యధిక పన్నులు విధిస్తున్నాయి. 100, 200శాతం పన్నులు వేస్తున్నాయి. దేనికైనా ప్రతిచర్య ఉంటుంది. వాళ్లు మాపై పన్నులు విధిస్తే మేమూ అంతేస్థాయిలో పన్నులు వసూలు చేస్తాం. ఒకవేళ భారత్ 100శాతం పన్నులు విధిస్తే మేము వారిపై అలాగే ఛార్జ్ చేయకూడదా? ఆయా దేశాలు సుంకాలు వసూలుచేయడం అనేది వారి ఇష్టమే. కానీ, మేం కూడా అలాగే స్పందిస్తాం అని ట్రంప్ వివరించారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అత్యధిక సుంకాలు విధిస్తానని గతంలోనూ హెచ్చరించారు. తాజా వ్యాఖ్యలతో అధ్యక్ష బాధ్యత

# అందుకేషట్‌డౌన్ ముప్పు ముంగిట అమెరికా.. గతంలో ఎన్నిసార్లు ఆర్థిక ప్రతిష్టంభన ఏర్పడింది





స్వల్పకాలిక నిధుల బిల్లును ఆమోదించడానికి కాంగ్రెస్ మల్లగుల్లాలు పడుతుండటంతో అమెరికా ఆర్థిక ప్రతిష్టంభన(షట్‌డౌన్) ప్రమాదంలో పడింది. యూఎస్ ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం ఒక్కరోజుకు సరిపడా నిధులు మాత్రమే ఉన్నాయి. అంతేకాదు, రిపబ్లికన్ల అనుమతితో గురువారం రాత్రి అత్యవసరంగా ప్రవేశపెట్టిన సవరించిన ఖర్చుల బిల్లు కూడా తిరస్కరణకు గురైంది. ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందాలంటే 2/3 వంతు మెజార్టీ కావాలి. కానీ, ప్రతినిధుల సభ దీనిని 235-174 ఓట్లతో తిరస్కరించింది. అంటే డెమొక్రాట్లతో పాటు 38 మంది రిపబ్లికన్లు సైతం బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారు. బిల్లు ఆమోదం పొందితే అమెరికాకు షట్‌డౌన్ ముప్పు తొలగిపోయిండేది. హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్, డెమొక్రాట్లు రూపొందించిన మునుపటి బిల్లును అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనల్డ్ ట్రంప్ వ్యతిరేకించారు. బిలియనీర్ ఎలాన్ మస్క్ విమర్శల అనంతరం ఈ ద్వైపాక్షిక ఒప్పందాన్ని ట్రంప్ అడ్డుకున్నారు. దాని స్థానంలో తీసుకొచ్చిన ప్రత్యామ్నాయ బిల్లుకు ట్రంప్ అంగీకరించారు. రెండేళ్ల పాటు రుణాలపై సీలింగ్‌ను సస్పెండ్ చేయడం వంటి డిమాండ్లు ఇందులో ఉన్నాయి. అయితే, దీనికి కూడా ఆమోదం దక్కలేదు. సభ మైనార్టీ నాయకుడు, డెమొక్రాట్ల అగ్రనాయకుల్లో ఒకరైన హకీమ్ జెఫ్రీస్ ఈ ప్రతిపాదనను హాస్యాస్పదమైనదిగా అభివర్ణించారు. కుటుంబాలను విడదీయను.. ఫ్యామిలీ మొత్తాన్ని అమెరికా నుంచి పంపించేస్తాను: ట్రంప్ సెప్టెంబరులో కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. డిసెంబర్ నిధుల డెడ్‌లైన్ సమీపించడంతో స్పీకర్ జాన్సన్ ఆరు నెలల నిధుల పొడిగింపు బిల్లును ఆమోదించడానికి ప్రయత్నించారు. ఇందులో సేవ్ యాక్ట్ కూడా ఉంది, దాని ప్రకారం అమెరికాలో ఓటు వేయాలంటే పౌరసత్వ రుజువు అవసరం. దీంతో చాలామంది డెమొక్రాట్లు బిల్లును వ్యతిరేకించారు.

దీంతో ప్రభుత్వానికి నిధులు అందించే ద్వైపాక్షిక ఒప్పందాన్ని కాంగ్రెస్ ప్రతిపాదించింది. డిసెంబర్‌కు నిధులు అయిపోతాయని, అందుకే అన్నింటికీ ఓటువేయాల్సిన అవసరం లేదని, ఖర్చులకు సంబంధించిన అత్యవసర బిల్లు ఆమోదించాల్సి ఉందని రిపబ్లికన్ కాన్ఫరెన్స్‌లో జాన్సన్ విజ్ఞప్తిచేశారు.

ఖర్చుల బిల్లుకు సంబంధించిన వివరాలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం (డిసెంబర్ 17న) విడుదల చేశారు. సభ్యుల సెలవులకు మూడురోజుల ముందు ఇది జరిగింది. ఈ బిల్లు మొత్తం 1,547 పేజీలు ఉంది. ఈ బిల్లుతో మార్చి 14 వరకు ప్రభుత్వానికి నిధులు సమకూరుతాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే ట్రంప్ వైట్‌హౌస్‌లో తిరిగి అడుగుపెట్టిన తర్వాత 3 నెలల వరకు ప్రభుత్వ ఖర్చులకు ఇబ్బంది ఉండదు. ఇందులో 110 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 9.34 లక్షల కోట్లు) అత్యవసర విపత్తు సాయం, రైతులకు 30 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 2.54 లక్షల కోట్లు) సాయం వంటివి ఉన్నాయి. 2009 తర్వాత తొలిసారి చట్టసభ్యులకు జీతాలు పెంచడం, బాల్టిమోర్‌లో కూలిపోయిన బ్రిడ్జి పునర్ నిర్మాణం, ఆరోగ్య రంగంలో సంస్కరణలు, మోసపూరిత ప్రకటనల నుంచి హోటళ్లు, ప్రత్యక్ష కార్యక్రమ వేదికలను నిరోధించే నిబంధనలు ఉన్నాయి.

అయితే, ప్రాథమిక వ్యయ బిల్లును తీసుకురాలేకపోయారని జాన్సన్‌ను కొంతమంది రిపబ్లికన్లు విమర్శించారు. డెమొక్రాట్ల మద్దతు పొందేందుకు బిల్లులో పెట్టిన విషయాలను వారు వ్యతిరేకించారు.

అయితే, ఈ ఒప్పందాన్ని జాన్సన్ సమర్థించారు. విపత్తు సాయం, రైతులకు మద్దతు వంటి నిబంధనలు అదనంగా చేర్చాలని అన్నారు. అయినప్పటికీ ఆ బిల్లుకు రిపబ్లికన్ల ఆమోదం దక్కలేదు. మరోవైపు, తాజాగా జాన్సన్, రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన సవరణ 'ఖర్చుల బిల్లు' కూడా ఆమోదం పొందలేకపోయింది.

బిల్లుపై సొంతపార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో జాన్సన్‌కు డెమొక్రాట్ల మద్దతు అవసరం. అయితే సవరణ బిల్లుపై జాన్సన్‌కు మద్దతుగా నిలిచేందుకు డెమొక్రాట్లు సిద్ధంగా లేరు. ద్వైపాక్షిక ఒప్పందాన్ని తిరస్కరించడంపై వారు అసంతృప్తితో ఉన్నారు."ద్వైపాక్షిక ఒప్పందాన్ని మీరు తిరస్కరించారు. దాని పర్యవసానాలకు మీరే బాధ్యత వహించాలి" అని డెమొక్రటిక్ హౌస్ మైనార్టీ లీడర్ హకీమ్ జెఫ్రీస్ ఎక్స్‌లో పోస్టుచేశారు. ప్రజాప్రతినిధి కాని మస్క్ తేశాలు పాటిస్తున్నట్లు కనిపిస్తున్న రిపబ్లికన్లపై మరికొందరు విమర్శలు చేశారు. ప్రతినిధుల సభలో డెమొక్రటిక్ అగ్రనేతల్లో ఒకరైన కనెక్టికట్ రిప్రజెంటేటివ్ రోసా డీలారో గురువారం సభలో.. 'ప్రెసిడెంట్ మస్క్' అనగానే ఇతర డెమొక్రాట్లు బిగ్గరగా నవ్వారు."ఇవేమీ చేయకండి. ప్రభుత్వాన్ని షట్‌డౌన్ చేయండి అని అధ్యక్షుడు మస్క్ చెప్పారు" అని ఆమె అన్నారు. బిల్లు ఆమోదం కోసం డెమొక్రాట్ల మద్దతుకు ఇప్పటికీ జాన్సన్ దారులు వెతకాల్సి ఉంది. ఎందుకంటే, సొంత పార్టీలోనే ఆయనపై వ్యతిరేకత ఉంది. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో సమయం చాలా ముఖ్యమైనది. ఇలాంటి సంప్రదింపులు సాధారణంగా వారాల తరబడి సాగుతుంటాయి.

ప్రభుత్వాల పాలన సాగాలంటే వార్షిక నిధుల కేటాయింపే ఆధారం. ఖర్చులకు సంబంధించిన 12 బిల్లులను పాస్ చేయడంలో కాంగ్రెస్ విఫలమైతే ఖర్చు పెట్టడానికి నిధులుండవు. అత్యవసరం కాని విధులను ఆయా సంస్థలు నిలిపివేయాల్సి ఉంటుంది. సరిహద్దు భద్రత, వైద్యసేవలు, చట్టాల అమలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం ఉండదు. కానీ ప్రభుత్వ ఉద్యోగులకు చాలామందికి జీతాలుండవు. సామాజిక భద్రత, వైద్యావసరాలు వంటి వాటికి కార్డుల జారీ నిలిచిపోతుంది. అనుబంధ పోషకాహార కార్యక్రమానికి నిధులు తప్పనిసరి. కానీ షట్‌డౌన్ వల్ల వాటిపై ప్రభావం పడుతుంది. దీనికి సంబందించిన కార్యక్రమాల అమలు కూడా ఆలస్యమవుతుంది. ఇతర సంస్థలు కార్యకలాపాలు మొత్తంగా నిలిచిపోతాయి. ఆహార భద్రత తనిఖీలను ఫుడ్, డ్రగ్ అధికార యంత్రాంగం నిలిపివేస్తుంది. పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీ తనిఖీలు ఆగిపోతాయి. నేషనల్ పార్కులను మూసివేస్తారు. జాన్సన్ఫొటో సోర్స్,%జుూూ%ఫొటో క్యాప్షన్,జాన్సన్‌కు ఓటు వేయబోమని, సభకు నేతృత్వం వహించే అవకాశం ఆయనకు కల్పించబోమని చాలామంది రిపబ్లికన్లు అంటున్నారు. జాన్సన్‌ను పంపించేస్తారా?ప్రస్తుత రిపబ్లికన్లపై ట్రంప్ ప్రభావానికి ఇది పెద్ద పరీక్ష. గురువారం జరిగిన ఓటింగ్‌లో పలువురు బిల్లును తిరస్కరించారు. స్పీకర్ జాన్సన్‌కు ఇది సవాలుగా మారింది. కాంగ్రెస్ తర్వాతి స్పీకర్ కోసం 15 రోజుల్లో ఎన్నిక జరగాల్సి ఉంది. ఇంతకుముందు జాన్సన్ గెలుపు ఖాయమనుకోగా, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ట్రంప్, మస్క్ నుంచి ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాన్సన్ ఇప్పుడు నిధుల నిర్వహణలో సొంత పార్టీ నుంచి అనేక ప్రశ్నలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. జాన్సన్‌కు ఓటు వేయబోమని, సభకు నేతృత్వం వహించే అవకాశం ఆయనకు కల్పించబోమని చాలామంది రిపబ్లికన్లు అంటున్నారు. అయితే, రిపబ్లికన్ల మద్దతు కోల్పోవడంపై ఆయన దృష్టి లేదు. ఎందుకంటే కాంగ్రెస్‌లో పార్టీకి కేవలం ఐదు సీట్ల మెజార్టీ మాత్రమే ఉంది. 2023 జనవరిలో కాలిఫోర్నియా రిపబ్లికన్ కెవిన్ మెక్‌కార్తీ స్పీకర్‌గా గెలుపొందారు. అయితే, 10 నెలల తర్వాత రిపబ్లికన్లు ఆయన్ను తొలగించారు. ఖర్చులను తగ్గించడంలో విఫలమైనందుకు, షట్‌డౌన్‌ను నివారించడానికి డెమొక్రట్లతో కలిసి పనిచేసినందుకు రిపబ్లికన్లు ఆయనకు సాగనంపారు.


# చంద్రుడు మీద మనం కట్టుకోబోయే ఇల్లు ఇలాగే ఉంటుందా?

'అనలాగ్ మిషన్" దీనినే హాబిటాట్-1గా పిలుస్తారు. దీనిని సంక్షిప్తంగా హాబ్- 1 అంటారు. అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు అక్కడి పరిస్థితులకు ముందుగానే అలవాటు పడటానికి వీలుగా భూమిపైనే అలాంటి పరిస్థితులను సృష్టించడమే అనలాగ్ మిషన్ లక్ష్యం. ఈమేరకు ఒక సిమ్యులేటర్‌లో అంతరిక్షంలాంటి పరిస్థితులను సృష్టించి వ్యోమగాములను అందులో ఉంచి పరీక్షిస్తారు. ఇస్రో మిషన్‌లో భాగంగా హాబ్-1ను ఇటీవల హిమాలయాలలోని లద్దాఖ్‌లో మూడు వారాల పాటు పరీక్షించారు.

ఈ సిమ్యులేటర్ వల్ల అంతరిక్ష పరిశోధనలకు ముందు వ్యోమగాములకు ఎదురయ్యే పరిస్థితులను గుర్తించడం పాటు సమస్యలకు పరిష్కారం కనుక్కునే మార్గాలు తెలుసుకోవచ్చని గుజరాత్‌లోని ఆకాలో పని చేస్తున్న స్పేస్ ఆర్కిటెక్ట్ ఆస్తా కచ్చా జాలా చెప్పారు. ఈ హాబ్ 1ను అంతరిక్షంలో ఉపయోగించే టెఫ్లాన్ షీట్‌తో తయారు చేశారు. ఇందులో పరిశ్రమల్లో వాడే ఫోమ్ ఉపయోగించారు. హాబ్ 1లో ఒక పరుపు, వస్తువులను నిల్వ చేసుకునే స్టోవేవేట్రే ఉన్నాయి. ఈ ట్రేను బయటకు తీసి వర్క్‌స్టేషన్‌గా ఉపయోగించుకోవచ్చు. హాబ్ 1లో ఆహారం, దుస్తులతో పాటు ఎమర్జెన్సీ కిట్లను భద్రపరిచే అరలు ఉన్నాయి. ఆహారాన్ని వేడి చేసుకునేందుకు కిచెన్, టాయిలెట్ ఉన్నాయి. ఒక వ్యోమగామి ఇందులో మూడు వారాలు గడిపి బయటకు వచ్చారు. చంద్రుడు, అంగారకుడు, ఏదైనా కావచ్చు అంతరిక్షంలో వనరులు చాలా పరిమితంగా ఉంటాయనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని హాబ్ 1ను డిజైన్ చేశారు అని కచ్చా జాలా చెప్పారు. "అంతరిక్షంలో వ్యోమగాముల వద్ద నీరు చాలా తక్కువగా ఉంటుంది. అందుకే డ్రై టాయిలెట్ డిజైన్ చేశాం చెత్తను పడేసేందుకు సరైన వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఇందులో ఎలాంటి దుర్వాసన రాకుండా ఉండేలా శ్రద్ధ తీసుకున్నాం" అని ఆమె తెలిపారు. లద్దాఖ్‌లో శాశ్వతంగా భారత దేశపు తొలి సిమ్యులేషన్ సెంటర్ ఏర్పాటు చేసే విషయమై ఆమె ఇస్రోతో సంప్రదింపులు జరుపుతున్నారు.ృష్షన్,చంద్రుడు లేదా అంగారకుడి మీద పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకుని హాబ్ 1 రూపొందించినట్లు స్పేస్ ఆర్కిటెక్ట్ ఆస్తా కచ్చాజాలా చెప్పారు. అంతరిక్షంలోకి పంపించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఈ మిషన్ అందుబాటులోకి వచ్చింది. గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో ముగ్గురు వ్యోమగాములను 400 (248మైళ్లు) కిలోమీటర్ల దూరంలోని భూ కక్ష్యలో మూడు రోజుల పాటు ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ మిషన్‌ను వచ్చే ఏడాదిలో ప్రారంభించనున్నారు. భారత్ తన మొదటి అంతరిక్ష కేంద్రాన్ని 2035 నాటికి ఏర్పాటు చేసి, 2040 నాటికి చంద్రునిపైకి మనిషిని పంపాలని భావిస్తోంది.

నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, రష్యా, చైనా, ఇతర దేశాలు, ప్రైవేటు సంస్థలు అనేక సిమ్యులేషన్ మిషన్‌లను నడుపుతున్నాయి. గగన్‌యాన్ మిషన్ కోసం ఎంపికైన నలుగురు భారతీయ వ్యోమగాములలో ఇద్దరు ప్రస్తుతం నాసాలో శిక్షణ పొందుతున్నారు.

"మనకు సొంత సిమ్యులేషన్ మిషన్ ఉంటే మన వ్యోమగాములకు



శిక్షణ ఇవ్వడానికి విదేశీ అంతరిక్ష సంస్థలపై ఆధారపడవలసిన అవసరం లేదు" అని ప్రాజెక్ట్‌కు సహకరించిన లద్దాఖ్ విశ్వవిద్యాలయ రీసర్చ్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ సుబ్రత్ శర్మ చెప్పారు. లద్దాఖ్‌నే ఎందుకు ఎంచుకున్నారు అనే ప్రశ్నకు" భౌగోళికంగా చూసినప్పుడు, ఈ ప్రాంతం రాళ్లతో నిండిపోయి ఉంటుంది. నిస్సారమైన నేల, ఇక్కడి నేల, రాళ్లు , మార్స్ , చంద్రుడి మీద కొన్ని భాగాల్లో కనిపించేలా ఉంటాయి. అందుకే ఇది అంతరిక్ష పరిశోధనలకు సరైన ప్రాంతం అనిపింది" అని ఆయన బీబీసీతో చెప్పారు. అంతరిక్షంలో స్థానికంగా లభించే పదార్థాలతో వ్యోమగాములు ఇళ్లను నిర్మించగలరా లేదా అనేది తెలుసుకోవడానికి, మిషన్ సమయంలో సేకరించిన మట్టి నమూనాలను యూనివర్సిటీ పరీక్షిస్తోంది. భూమి మీదే అంతరిక్ష అనుభవంభారత్- చైనా సరిహద్దుల్లో హిమాలయ ప్రాంతం 3,500 మీటర్ల ఎత్తులో ఉంది. ఇక్కడ విపరీత వాతావరణ పరిస్థితులు, పొడిగాలులు ఉంటాయి. ఒకే రోజులో ఉష్ణోగ్రతలు గరిష్టంగా 20 డిగ్రీల సెల్సియస్ నుంచి మైనస్ 18 డిగ్రీల సెల్సియస్‌కు మారిపోతుంటాయి. ఇది అంగారకుడి మీద ఉష్ణోగ్రతలకు ఏ మాత్రం సరిపోదు. అంగారకుడి మీద ఉష్ణోగ్రతలు మైనస్ 153 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు వెళతాయి. చంద్రుడి మీద కూడా ఇలాంటి పరిస్థితి ఉంటుంది. అక్కడ ఉష్ణోగ్రతలు మైనస్ 250 సెల్సియస్ డిగ్రీల కంటే కంటే తగ్గుతాయి. లద్దాఖ్‌లో ఉష్ణోగ్రతలు చంద్రుడు, అంగారకుడి మీద ఉన్నట్లుగా లేకున్నా మైనస్ ఉష్ణోగ్రతల మధ్య ఉండటం మనిషి సహనానికి పరీక్ష."పరీక్షల కోసం మీరు ప్రతీసారి అంతరిక్షానికి వెళ్లలేరు. కాబట్టి మీకు అలాంటి సౌకర్యాలు అవసరం. ఇక్కడ అలాంటి పరిస్థితుల్ని సృష్టిస్తాం" అని సుబ్రత్ శర్మ చెప్పారు. అంతే కాకుండా ఆయన మరో విషయాన్నీ గుర్తు చేశారు. లద్దాఖ్‌లో నిస్సారమైన నేలలు మైళ్ల కొద్దీ విస్తరించి ఉన్నాయి. అవి "ఈ గ్రహం మీద మీరు ఒక్కరే ఉన్నారనే భావన కలిగిస్తాయని" అన్నారుజూలా తయారు చేసిన హాబ్ 1లో మూడు వారాలు గడిపిన ఆస్ట్రోనాట్ కూడా ఇదే అభిప్రాయాన్ని భావనవ్యక్తం చేశారు. చల్లగా, ఏకాంతంగా ఉండే ఈ మంచు ఎడారిలో ఒక చిన్న సిమ్యులేటర్‌లో ఆయన మూడు వారాలు గడిపారు."నేను మానవాళి నుంచి, వారు జీవించే పరిస్థితుల నుంచి వేరు పడి ఒంటరి అయ్యాను. నేనిక్కడ ఎలా జీవించాలో ముందే నిర్ణయించారు. ఎప్పుడు నిద్ర లేవాలి, ఎప్పుడు నిద్ర పోవాలి?. ఇలా నేను ఇక్కడ ఉన్నన్ని రోజులు నా ప్రతీ కదలికను 24 గంటల పాటు కెమెరాలో పర్యవేక్షించారు. నా కార్యకలాపాలు, ఆరోగ్యం గురించిన డేటాను బ్యాక్ ఆఫీస్‌కు పంపించారు. అని పేరు చెప్పడానికి ఇష్టపడని 24 ఏళ్ల యువకుడు బీబీసీతో చెప్పారు."తొలి రోజుల్లో అంతా బాగానే ఉంది. అయితే అది ఒకరోజు జరిగినట్లే ప్రతీ రోజూ జరిగేది. ఆ విషయం నాకు అర్థమైంది. అది నా రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసింది. అది నా నిద్ర పోయే సమయాలను కొంతప్రభావితం చేసింది. నా ఏకాగ్రత దెబ్బతింది" అని చెప్పారు. సిమ్యులేషన్‌లో ఉన్న ఆస్ట్రోనాట్ తన నిద్ర తీరు, హార్ట్ బీట్, ఒత్తిడి స్థాయిలను పర్యవేక్షించేందుకు వీలుగా బయోమెట్రిక్ పరికరాలను ధరించారు. ఆ పరిస్థితులకు ఆయన శరీరం ఎలా స్పందిస్తుందో తెలుసుకోవడానికి ఆయన రక్తం, లాలాజలాన్ని ప్రతి రోజూ పరీక్షించేవారు.